సంపుటి : 9
సంచిక : 285
బుధవారం
08 జూలై 2026
పేజీలు : 12
వెల : 2/-

E-PAPER

# విశ్వంవాయిస్

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

10 YEARS CELEBRATING

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE



Contact For Ads:
7579339999

## ఏపీకి రూ.9,076 కోట్ల పెట్టుబడులకు

# ఎస్ఐపీబీ ఆమోదం

• ఏపీకి పెట్టుబడుల వెల్లువ.. ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన 11 ప్రాజెక్టులు ఇవే!
• మొత్తం 11 ప్రాజెక్టుల ద్వారా 10,531 మందికి ఉద్యోగాలు • రైతు కుటుంబాలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న సీఎం
• పర్యాటక రంగం అభివృద్ధికి 100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు • ఇథనాల్, సోలార్ సెల్స్ తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం సచివా లయంలో జరిగిన 19వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సా హక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.9,076.11 కోట్ల విలువైన 11 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో సుమారు 10,531 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగా వకాశాలు కలగనున్నాయి. ఈ సం దర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రైతు కుటుంబాలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పారిశ్రా మికీకరణ జరగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో ఇథనాల్‌కు డిమాండ్ పెరగనున్న నేపథ్యంలో, ఆ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాలన్నారు. దీనివల్ల మొక్కజొన్న రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఇథనాల్, మీథేన్, ఏవియేషన్ మిగతా .. 2లో..

---

స్నేహితులకు

## 'కాపీరైట్' వర్తించదు



### ప్రబోవోతో మోదీ


**విశ్వం వాయిస్ న్యూస్ :** రామాయణ కాలం నుంచి భారత్–ఇండోనేసియాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ఇరుదేశాలు కృషి చేస్తున్నాయన్నారు. అక్కడి పార్లమెంటులో మోదీ ప్రసంగిస్తూ.. ఇరుదేశాల మధ్య బలమైన సహకారం ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుకు దోహదపడుతుందన్నారు. ఇండోనేసియా ఎన్నికల వ్యవస్థను ఆధునీకరించడంలో సహాయపడటానికి, ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల అభివృద్ధికి భారత్ సాయం చేస్తుందన్నారు. పహల్గాం ఉగ్ర ఘటన సమయంలో భారత్‌కు అండగా ఉన్నందుకు మిగతా .. 2లో..

---

ఇ-20 పెట్రోల్‌తో సమస్య వచ్చిన

## ఒక్క కారు చూపించండి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకం వల్ల వాహనాల ఇంధన సామర్థ్యం తగ్గుతుందంటూ వస్తున్న ఆరోపణలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తోసిపుచ్చారు. ఇ-20 పెట్రోల్ వల్ల సమస్య వచ్చిన ఒక్క కారు పేరు అయినా చెప్పాలన్నారు. ఇథనాల్ మిగతా .. 2లో..

---

జ్ఞానేశ్వరిని ఎవరైనా తీసుకెళ్లి ఉంటే..

## మాకు అప్పగించండి

### సీహెచ్ అగ్రహారంలో డీఎస్పీ తిలక్

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమైన కాకినాడకు చెందిన చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం కేసు ఓ కొలిక్కి రావడం లేదు. నెలరోజులు దాటినా చిన్నారి జాడను ఎవరూ గుర్తించలేక పోతున్నారు. కాగా, మంగళవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ అగ్రహారంలో డీఎస్పీ తిలక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఎవరైనా పాపను తీసుకెళ్లి ఉంటే తమకు అప్పగించాలని కోరారు. నిందితులపై చట్టపరంగా ఎలాంటి చర్యలు ఉండబోవని హామీ మిగతా .. 2లో..

---

చేతి కళను మాత్రమే కాదు...

## కళాకారుడి జీవితాన్నీ స్పృశించిన పవన్

◂ రెండు గంటల పర్యటన ◂ వేలాది హస్తకళాకారుల్లో కొత్త భరోసా
◂ కళావేదికలో మానవీయ నాయకత్వం ◂ హస్తకళాకారులతో మమేకమైన ఉప ముఖ్యమంత్రి

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒక్కో చేతిలో ఒక కళ... ఆ కళ వెనుక ఒక కుటుంబం... ఆ కుటుంబం వెనుక ఎన్నో ఆశలు, మరెన్నో ఆవేదనలు. చెక్కకు ప్రాణం పోసే వారు... మట్టికి రూపం ఇచ్చే వారు... లోహానికి అందాన్ని అద్దే వారు... రంగుల్లో సంస్కృతిని నిలబెట్టే వారు... మగ్గం శబ్దంలో జీవన సంగీతాన్ని వెతికే వారు... వీరంతా కేవలం హస్తకళాకారులు కాదు... మన సంస్కృతికి ప్రాణం పోసే సజీవ శిల్పులు. అలాంటి కళాకారుల మధ్యకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లినప్పుడు, అది ఒక ప్రభుత్వ కార్యక్రమంగా ముగిసిపోలేదు. కళను సృష్టించే చేతులను, ఆ చేతుల వెనుక ఉన్న జీవితాలను అర్థం చేసుకునే ఒక ఆత్మీయ ప్రయాణంగా నిలిచింది. విజయవాడ అంబేద్కర్ కళావేదికలో మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం-2026లో అడుగుపెట్టిన తొలి క్షణం నుంచి చివరి వరకు ఆయన గడిపిన క్షణాలు ఎంతో విలువైనవిగా మారాయి. పవన్ ప్రతి స్టాల్‌ను సందర్శించారు. కళాఖండాలను చూసి ముందుకు వెళ్లిపోలేదు. వాటిని రూపొందించిన కళాకారులను పలకరించారు. వారి జీవన విధానం గురించి తెలుసుకున్నారు. ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో కళాఖండం వెనుక ఎంత శ్రమ దాగి ఉందో, ఎంత సమయం పడుతుందో, ఎంత ఆదాయం వస్తుందో ఆసక్తిగా తెలుసుకున్నారు. "మీ పిల్లలు ఏమి చదువుతున్నారు...?", "వారికి చదువులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి...?", "ఇంట్లో పెద్దల ఆరోగ్యం ఎలా ఉంది...?", "ప్రభుత్వం మీ కోసం ఇంకా ఏమి చేయాలి...?" అంటూ ఆయన అడిగిన ప్రతి ప్రశ్నలో ఒక ప్రజాప్రతినిధి కంటే ఒక కుటుంబ సభ్యుడి ఆప్యాయత కనిపించింది. కళాకారులు చెప్పిన ప్రతి మాటను మిగతా .. 2లో..



---

మత్స్యకార కుటుంబాలకు

## తక్షణ సాయం రూ.10 లక్షలు

### మంత్రి అచ్చెన్నాయుడు



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకార కుటుంబాల ఆవేదన కలచి వేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గల్లంతైన వారు క్షేమంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా రూ.10 లక్షలు ఇవ్వాలని విశాఖ కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరోవైపు మత్స్యకార కుటుంబాల విజ్ఞప్తి మేరకు మిగతా .. 2లో..

---

సింగరేణి చేతికి

## తాడిచర్ల-2 బొగ్గు గనులు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** తాడిచర్ల-2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోదీ అంగీకరించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల-2లో మిగతా .. 2లో..

---

## ఏపీలో డిస్‌ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయాలి

### ఏపీ మంత్రి నారా లోకేష్



**సియోల్, విశ్వం వాయిస్ న్యూస్ :** దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేష్ హ్యుందాయ్ మోబిస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, అపాక్ట్, ఎల్జీ కెమ్, శాంసంగ్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థల అధినేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. సియోల్ నగరంలో ప్రధాన పరిశోధన, అభివృద్ధి ఆవిష్కరణల కేంద్రమైన ప్రతిష్ఠాత్మక మాగోక్ సైన్స్ పార్క్‌ను మిగతా .. 2లో..

---

తెల్లారితే బతికేవారు..

## అంతలోనే విషాదం



**విశ్వం వాయిస్ న్యూస్ :** "వర్షాలు కురుస్తున్నాయి. పక్కనే ఉన్న భవనం ఎప్పుడు కూలి మన ఇంటి మీద పడుతుందో తెలీదు. వెంటనే ఇంటికి ఖాళీ చేసి బయటకు వెళ్లాలి" అని ఆ దంపతులు మిగతా .. 2లో..

---

## కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబం

### తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో కేసీఆర్ ఆలోచనలు మారాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఊరు, పేరు, అంచనాలు, మార్చి నిధులు కొల్లగొట్టడానికి ఆయన పెద్ద ప్లాన్ వేశారని ఆరోపించారు. ప్రజాభవన్‌లో నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్‌పై మిగతా .. 2లో..

---




---

## ఈ ఏడాది రాయలసీమకు ఎల్‌నినో దెబ్బ..

### వర్షాభావ పరిస్థితులపై హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష



**తాడేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌పై ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. దీని కారణంగా రాష్ట్రంలోని 11 జిల్లాల్లో, ముఖ్యంగా రాయలసీమలో, సాధారణం నుంచి తీవ్రస్థాయిలో వర్షపాతం లోటు నమోదైందని అధికారులు తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని మిగతా .. 2లో..

---

## కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజు విచారణ

సస్పెండైన సీఐ నాగరాజును పోలీస్ స్టేషన్‌లో విచారించేందుకు సిట్‌కు అనుమతి
జులై 9 నుంచి 8 రోజుల పాటు విచారణకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్
కింది కోర్టు విధించిన షరతులను సడలించిన ఉన్నత న్యాయస్థానం



**విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ (25) కస్టోడియల్ డెత్ ఆరోపణల కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటూ సస్పెన్షన్‌కు గురైన సర్కిల్ మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### ఏపీకి రూ.9,076 కోట్ల పెట్టుబడులకు

# ఎస్ఐపీబీ ఆమోదం

ఫ్యూయల్‌కు సంబంధించి ఒక ప్రత్యేక పాలసీని రూపొందించాలని ఆదేశించారు. పర్యాటక రంగంలో ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 100 పర్యాటక ప్రాంతాల్లో 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు' ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పోలవరం, గండికోట, లంబసింగి వంటి ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో సోలార్ సెల్స్ తయారీ లో ఏపీని అగ్రగామిగా నిలపాలని, పెండింగ్‌లో ఉన్న 38 ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్,కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐపిబి మోదం తెలిపిన 11 ప్రాజెక్టుల వివరాలు:

1. డీఎస్ఆర్ హాస్పిటాలిటీ: నెల్లూరులో రూ.139.92 కోట్లతో 4-స్టార్ హోటల్ (180 మందికి ఉపాధి).

2. మాధవి లీజర్ అండ్ స్టేస్: కడపలో రూ.52.10 కోట్లతో 3-స్టార్ హోటల్ (400 మందికి ఉపాధి).

3. శ్రీనివాసం అమ్యూజ్‌మెంట్: కడపలో రూ.68.69 కోట్లతో ఇంటిగ్రేటెడ్ అమ్యూజ్‌మెంట్ పార్క్ (690 మందికి ఉపాధి).

4. వజ్ర హాస్పిటాలిటీ: విజయవాడలో రూ.62.40 కోట్లతో హోటల్, బ్యాంక్వెట్ సెంటర్ (450 మందికి ఉపాధి).

5. నెక్సస్ ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్: తిరుపతి జిల్లాలో రూ.255 కోట్లతో లాజిస్టిక్స్ పార్క్ (400 మందికి ఉపాధి).

6. అక్షత్ గ్రీన్‌టెక్: అనకాపల్లి జిల్లాలో రూ.1,600 కోట్లతో సోలార్ సెల్, మాడ్యూల్ యూనిట్ (750 మందికి ఉపాధి).

7. బెర్రీ అలాయ్స్: బొబ్బిలిలో రూ.1,200 కోట్లతో మాంగనీస్ సిన్టర్ ప్లాంట్ (831 మందికి ఉపాధి).

8. జియో మైసూర్ ఇండియా: కర్నూలు జిల్లా తుగ్గలిలో రూ.689 కోట్లతో స్వర్ణగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్ (1,750 మందికి ఉపాధి).

9. ఈకో బాక్స్ ఇండస్ట్రియల్స్ (గూగుల్ వేర్‌హౌస్ పార్ట్‌నర్స్): విశాఖలో రూ.1,008 కోట్లతో లాజిస్టిక్స్ పార్క్ (5,000 మందికి ఉపాధి).

10. అదానీ ఫౌండేషన్: విశాఖ జిల్లా కపులుప్పాడలో రూ.2,200 కోట్ల ప్రాజెక్టు.

11. మోండెలీజ్ ఇండియా ఫుడ్స్: శ్రీ సిటీలో రూ.1,801 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ (80 మందికి ఉపాధి).

గత రెండేళ్లలో ఇప్పటివరకు 19 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, మొత్తం 339 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.11.86 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.41 లక్షల ఉద్యోగాలు రానున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తాజా నిర్ణయాలతో పారిశ్రామికంగా రాష్ట్రం మరింత బలోపేతం కానుంది.

### స్నేహితులకు

# 'కాపీరైట్' వర్తించదు

కృతజ్ఞతలు తెలిపారు. అయితే, భారత ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టామని ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో అంతకుముందు చెప్పిన విషయాన్ని ప్రస్తావించిన మోదీ.. స్నేహితుల మధ్య 'కాపీరైట్‌లు' ఉండవని నవ్వుతూ వ్యాఖ్యానించారు.

**మోదీ పథకాలు కాపీ కొట్టా..**

జకార్తాలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రబోవో మంగళవారం ఉదయం మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. ఎన్నో ఏళ్లుగా మోదీని నిశితంగా గమనిస్తున్నానని.. ఆయన చేపట్టిన అనేక కార్యక్రమాలు, పథకాలను కాపీ కొట్టానని అన్నారు. రెండు దేశాల్లో జనాభా ఎక్కువ ఉండడం, ప్రకృతి విపత్తులు వంటి సమస్యల నేపథ్యంలో వాటిని అధిగమించడానికి భారత్ అనుసరించే పద్ధతులను తాము కూడా పాటిస్తామన్నారు. మోదీ చేపట్టే కార్యక్రమాలలో దేనిపైనా కాపీరైట్ లేకపోవడం సంతోషంగా ఉందంటూ చిరునవ్వులు చిందించారు.

**ఇండోనేసియాలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్!**

ప్రధాని మోదీ ఇండోనేసియాలో పర్యటిస్తున్న క్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన చేశారు. ఆ దేశంలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్ ఏర్పాటుకు ప్రధాని మోదీ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.

### ఇ-20 పెట్రోల్‌తో సమస్య వచ్చిన

# ఒక్క కారు చూపించండి

బ్లెండింగ్‌పై కావాలనే విమర్శకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇ -20 పెట్రోల్ వాడకం వల్ల ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. జు20 పెట్రోల్ కారణంగా సమస్య ఎదుర్కొంటున్న ఒక్క కారునైనా చూపించండి. ఇథనాల్ బ్లెండింగ్‌పై జరుగుతోన్న ప్రచారం కేవలం పెయిడ్ క్యాంపెయిన్. అందులో వాస్తవం లేదు" అని ఆయన కొట్టిపారేశారు. దేశం ఏటా ఇంధన దిగుమతుల కోసం రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.ఇథనాల్ తయారు చేయాలనే నిర్ణయంతో రైతులకు దాదాపు రూ.45వేల కోట్ల అదనపు ఆదాయం వస్తుందన్నారు.

# మాకు అప్పగించండి

ఇచ్చారు. 'మీరు రాకపోయినా మాకు సమాచారం ఇస్తే మేం వెళ్లి తీసుకొస్తాం. తల్లిదండ్రుల వద్దకు చిన్నారిని క్షేమంగా తీసుకురావడమే మా లక్ష్యం. చిన్నారి అదృశ్యమైన రోజు నుంచి అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నాం. పాపను ఎవరైనా అపహరించాలి. లేదంటే ఆమె జంతువుల బారిన పడి ఉండాలి. తోట, కొండ పరిసర ప్రాంతాల్లో గాలించాం. జంతువుల ఆనవాళ్లు ఎక్కడా లభించలేదు. ప్రస్తుతం అపహరణ కోణంలోనే దర్యాప్తు కొనసాగుతోంది. సెల్‌ఫోన్ వినియోగించని వ్యక్తులు ఈ ఘటనకు పాల్పడి ఉంటారని భావిస్తున్నాం. రాజకీయ విమర్శలకు మేం సమాధానం చెప్పబోం. మా దర్యాప్తు కొనసాగుతోంది. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మొద్దు" అని డీఎస్పీ సూచించారు.

# తాడిచర్ల-2 బొగ్గు గనులు

182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40-50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చన్నారు. "ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 30-35 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల -2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

### మత్స్యకార కుటుంబాలకు

# తక్షణ సాయం రూ.10 లక్షలు

గాలింపు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గాలింపు ముగిశాక నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులు వివరాలు వెల్లడించనున్నారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా మంజూరు చేశారు. గాలింపు ముగిసిన తర్వాత బీమా ప్రక్రియను అధికారులు ప్రారంభించనున్నారు.

### చేతి కళను మాత్రమే కాదు...

# కళాకారుడి జీవితాన్నీ స్పృశించిన పవన్

ఓపికగా విన్నారు. సమస్యలను నమోదు చేయించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిచి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమం అంటే కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వారి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. చేతివృత్తిదారుల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని పేర్కొంటూ రాష్ట్రవ్యాప్తంగా హస్తకళాకారులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోజంతా చేతులతో శ్రమించే కళాకారుల ఆరోగ్యం బాగుంటేనే వారి కళ కూడా చిరకాలం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రదర్శనలో ఉన్న ప్రతి ఉత్పత్తిని ఎంతో నిశితంగా పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి, లేపాక్షి ఉత్పత్తుల ప్యాకేజింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రపంచ మార్కెట్‌లో పోటీపడాలంటే నాణ్యమైన ఉత్పత్తితో పాటు ఆధునిక ప్యాకేజింగ్, ఆకర్షణీయమైన బ్రాండింగ్, సమర్థవంతమైన మార్కెటింగ్ కూడా అవసరమని సూచించారు. సంప్రదాయ కళలకు ఆధునిక వ్యాపార దృక్పథాన్ని జోడిస్తే హస్తకళలకు కొత్త మార్కెట్లు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనలో అత్యంత విశేషమైన అంశం... ఉప ముఖ్యమంత్రి ప్రదర్శనలో దాదాపు మూడున్నర గంటలపాటు గడపడం. ఇది ఒక సాధారణ అధికారిక సందర్శన కాదు. ఒక్కో స్టాల్ వద్ద ఆగి, ఒక్కో కళాకారుడితో మాట్లాడి ప్రతి అంశాన్ని స్వయంగా పరిశీలించడానికి ఆయన కేటాయించిన సమయం హస్తకళల పట్ల ఆయనకున్న గౌరవాన్ని ప్రతిబింబించింది. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాల్లో కొద్దిసేపు పాల్గొని వెళ్లిపోవడం ఆనవాయితీ. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం కళాకారుల మధ్యే ఉండి, వారితో మమేకమై, వారి జీవితాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. కార్యక్రమం ముగిసిన తర్వాత కూడా ఆయన వెళ్లిపోలేదు. హస్తకళాకారుల అభ్యర్థన మేరకు వారితో ప్రత్యేకంగా గ్రూప్ ఫొటోలు దిగారు. చిన్నారులతో ముచ్చటించారు. మహిళా కళాకారులను ప్రత్యేకం గా అభినందించారు. వృద్ధులను పలకరించి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. తమతో కలిసి ఉప ముఖ్యమంత్రి ఫొటో దిగడం కళాకారులకు కేవలం ఒక జ్ఞాపకం మాత్రమే కాదు... తమ కళను ప్రభుత్వం గుర్తించిందనే గర్వకారణంగా మారింది. కళావేదికలో కేవలం హస్తకళల ప్రదర్శన మాత్రమే జరగలేదు. కళాకారుడి చెమటకు గౌరవం దక్కింది. అతని కుటుంబానికి ఒక భరోసా లభించింది. కళను కాపాడాలంటే కళాకారుడిని కాపాడాలనే సందేశం ప్రభుత్వ అత్యున్నత స్థాయి నుంచి వినిపించింది. సమస్యలను వినే నాయకత్వం, పరిష్కారాలను అన్వేషించే పాలన, శ్రమకు విలువ ఇచ్చే మానవీయ దృక్పథం ఎలా ఉంటుందో ఆ రోజు అందరూ ప్రత్యక్షంగా చూశారు. రెండు గంటల ఆ పర్యటన ముగిసే సమయానికి అక్కడి నుంచి వెళ్లింది ఒక ఉప ముఖ్యమంత్రి మాత్రమే కాదు... వేలాది హస్తకళాకారుల హృదయాల్లో కొత్త ఆశను, కొత్త విశ్వాసాన్ని నాటిన ఒక భరోసా. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, ప్రభుత్వ సలహాదారు సుచిత్ర ఎల్లా,చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. సిసోడియా, లేపాక్షి చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్, చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, లేపాక్షి , ఎంఎస్ఎంఈ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చలపతిరావు, సలహాదారు మల్లికార్జున రావు, ఆప్కో మేనేజింగ్ డైరెక్టర్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో డిస్‌ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయాలి

సందర్శించారు. శాంసంగ్ సీనియర్ డైరెక్టర్ హెలెనా పార్క్‌తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డిస్‌ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఐఎస్ఎం 2.0, ప్రత్యేక సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ ద్వారా మద్దతిస్తామన్నారు. ఫుల్ ఏఐ-కంప్యూట్ స్టాక్ కోసం ఏపీని శాంసంగ్ కేంద్రంగా మార్చాలని కోరారు. "ఏపీలో ఏఐ-రెడీ హైపర్‌స్కేల్ డేటా సెంటర్లు అభివృద్ధి చేయాలి. ఏఐ-సర్వర్ తయారీని స్థానికీకరించి, లోకల్ సర్వర్ సర్వీసింగ్ హబ్ పెట్టాలి. విశాఖలోని క్లస్టర్ కేంద్రంగా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఏర్పాటు చేయాలి. మొబైల్స్ కోసం ఓఎస్ఏటీ కేంద్రం ఏర్పాటును పరిశీలించాలి. ఏపీలో మొబైల్, డివైసెస్ బ్యాటరీ కేంద్రం ఏర్పాటు చేయాలి. శాంసంగ్ ఆర్అండ్‌డీ విభాగాన్ని అమరావతి క్వాంటం వ్యాలీలోకి తీసుకురావాలి" అని మంత్రి లోకేశ్ కోరారు. డెడికేటెడ్ శాంసంగ్ సిటీని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

### తెల్లారితే బతికేవారు..

# అంతలోనే విషాదం

అని అనుకున్నారు. తెల్లారితే వెళ్లాలి కదా అని శనివారం రాత్రి సదరు మహిళ ఇంట్లో సామాన్లు సర్దుతుండగానే ఘోర ప్రమాదం జరిగింది. పక్కనే ఉన్న భవనం కూలి వారి రేకుల ఇంటిపై పడింది. ఈ ప్రమాదంలో కూలీగా పనిచేసే మొయినుద్దీన్ వాజిద్ అలీ షా భార్య అక్తర్ జహాన్, వారి నలుగురు పిల్లలు శిథిలాల కింద చిక్కుకుని మృతి చెందారు. ఘటనకు కొద్దిసేపటి ముందే మొయినుద్దీన్ బయటకు వెళ్లడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ దారుణ ఘటన ముంబయిలోని మన్‌ఖుర్ద్‌లో చోటుచేసుకుంది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పక్కనే ఉన్న భవనం ప్రమాదకరంగా మారిందని అక్తర్ జహాన్ కుటుంబం ముందుగానే గుర్తించిందని స్థానికులు తెలిపారు. ఆదివారం ఇల్లు ఖాళీ చేసి వెళ్లాలని నిర్ణయించుకున్నారని.. ఇంతలోనే దారుణం జరిగిందని కంటతడి పెట్టారు. అయితే భవనం కూలిపోవడానికి కొన్ని గంటల ముందే అందులో నివసిస్తున్న వారు ప్రమాద సూచనలు గమనించారు. దీంతో ఆ భవనంలోని కుటుంబాలు ముందుగానే ఖాళీ చేసి బయటకు వచ్చాయి. మున్సిపల్ అధికారులు కూలిపోయిన భవనం అనధికారిక నిర్మాణమేనని తేల్చారు. దీంతో పోలీసులు భవన యజమానితో పాటు నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌ను అరెస్టు చేశారు.

# కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబం

కేసీఆర్ విశ్రాంత ఇంజినీర్ల కమిటీ వేశారని, మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించినా నిలబడదని ఆ ఇంజినీర్లు స్పష్టంగా చెప్పారని అన్నారు. " వేమనపల్లి వద్ద బ్యారేజీ నిర్మిస్తే కొంతమేర ఫర్వాలేదని చెప్పారు. విశ్రాంత ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను కేసీఆర్ పక్కన పెట్టారు. ఆయనకు కావాల్సిన విధంగా నివేదిక ఇవ్వాలని వ్యాప్కోస్‌కు చెప్పారు. రూ.38వేల కోట్ల ప్రాజెక్టు అంచనాను రూ.81వేల కోట్లకు పెంచారు. ఆ తర్వాత ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు పెరిగిందని కాగ్ నివేదిక ఇచ్చింది. ప్రాజెక్టు కింద ఆయకట్టు, నీళ్లు సహా ఏదీ పెరగలేదు. డిజైన్, ప్రణాళిక, నాణ్యత పాటించి ఉంటే చర్చించే పరిస్థితి వచ్చేది కాదు. కాళేశ్వరం ప్రాజెక్టు తన బ్రెయిన్ చైల్డ్ అని కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. ప్రాజెక్టు చేపట్టిన ఏడాదిలోనే నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయి. మేడిగడ్డ వద్ద సీసీ బ్లాకులను సరి చేయాలని ప్రాజెక్టు ఈఈ రమణారెడ్డి 2020లో లేఖ రాశారు. ఈఈ లేఖ పట్టించుకోకుండా ప్రాజెక్టు సంస్థ మరమ్మతులు చేపట్టలేదు. గోదావరి వరదకు 2022లో కన్నెపల్లి పంపుహౌస్‌లు మునిగాయి. పట్టించుకోకపోవడం వల్ల 2023లో కాళేశ్వరం పిల్లర్లు కూలాయి. బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ పరీక్షలు చేయలేదు. ఇసుకమేటలపై నిర్మించడం వల్ల నిల్వ చేసిన నీటి ఒత్తిడికి బ్యారేజీ కుంగింది. నాలుగు పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుందని కేసీఆర్ విమర్శిస్తున్నారు. గోదావరి జలాల ఎత్తిపోతలకు మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటింది. వెన్నుపూస దెబ్బతింటే చేసేదేమీ లేదు.. నీళ్లు అలా వస్తే.. ఇలా పోతాయి. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి మూడేళ్లలో కట్టిన కాళేశ్వరం కూలింది. ప్రాజెక్టు కూలిందని మహదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు పెట్టిందే కేసీఆర్ ప్రభుత్వం. వారం రోజులు ఇస్తే తడాఖా చూపిస్తానని సవాళ్లు విసురుతున్నారు. కేసీఆర్.. మిడిమిడి జ్ఞానం ఉన్నవారిని పంపితే ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. నాణ్యత లోపం వల్ల కాళేశ్వరం కూలిందని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కాంగ్రెస్ వచ్చాక పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ జరిగింది.

**తలకాయలో గుజ్జు ఉండాలి**

తెలంగాణ ఉద్యమం ముసుగులో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ముందున్న కోదండరామ్, ప్రొఫెసర్ యాదగిరి వంటి వారిని దగ్గరకు రానివ్వలేదు. తాటిచెట్టులా పెరిగితే సరిపోదు.. తలకాయలో గుజ్జు ఉండాలి. ఎల్‌నినో వల్ల వర్షాలు, వరదలు, తుపానులు లేవు. వర్షాలు రాకపోయినా మేడిగడ్డలో నీళ్లు ఎత్తిపోసేలా కట్టారని చెబుతున్నారు. ఎల్‌నినో వల్ల వర్షాలు రాకపోతే.. వరదలు ఎలా వస్తాయి. ఎలా ఒడిసిపట్టాలి. కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆర్థిక ఉగ్రవాదులు. కాళేశ్వరం అంశంపై కేసీఆర్ లేఖ రాస్తే శాసనసభలో చర్చిద్దాం. కాళేశ్వరాన్ని వారం రోజులు కాదు.. మూడేళ్లు కేసీఆర్‌కే అప్పగిస్తాం. ఎల్ అండ్ టీ, కాంట్రాక్టర్లను తీసేసి మేజర్ కాంట్రాక్టర్‌గా కేసీఆర్‌కే అప్పగిస్తాం. కేసీఆర్ వాదనలో బలం ఉంటే.. ఏ తప్పూ చేయకపోతే సభకు రావాలి. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు స్పీకర్‌ను రిక్వెస్ట్ చేసి సభ పెడతా. వారు కోరుకున్నన్ని రోజులు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తాం. కేసీఆర్‌ను ప్రత్యేకంగా మండలికి కూడా అనుమతిస్తాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఒకేసారి సంయుక్త సమావేశాలు నిర్వహిస్తాం.

**కాళేశ్వరంపై చర్చకు సిద్ధం**

నిపుణులు, అడ్వకేట్ జనరల్‌ను సభకు పిలిచి జాయింట్ సెషన్ నిర్వహిద్దాం. కాళేశ్వరంపై ప్రాజెక్టుపై కూలంకషంగా చర్చిద్దాం. కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు. రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులు గోదావరి పాలు కాకూడదు. మూడు బ్యారేజీలు ఉపయోగపడి ఉంటే.. రాత్రింబవళ్లు ఉండి పూర్తి చేసేవాళ్లం. నిజంగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అసహనంగా ఉన్నాం. నేరగాళ్లను శిక్షించలేకపోతున్నాం.. ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురాలేకపోతున్నామనే బాధ ఉంది. ప్రజలు ఉరితీయాలని కోరుకుంటే నిబంధనలు అడ్డువస్తున్నాయి. స్పీకర్‌కు కేసీఆర్ లేఖ రాస్తే.. మేం కూడా లేఖ రాసి చర్చ పెట్టిద్దాం. కేసీఆర్ చర్చకు అడ్డుపడకుండా సభ సజావుగా నడిపిస్తాం. నిపుణుల కంటే మంచిగా కేసీఆర్ చెబితే ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఈ ఏడాది రాయలసీమకు ఎల్‌నినో దెబ్బ..

ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ప్రధాన కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నైరుతి రుతుపవనాల పనితీరు, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించారు. ఎల్‌నినో కారణంగా రాయలసీమ జిల్లాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు సమావేశంలో గుర్తించారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి, అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో తీవ్ర వర్షాభావం ఉండగా.. కర్నూలు, నంద్యాల, చిత్తూరు, కడప, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో సాధారణ లోటు నమోదైనట్లు అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో కరవు పీడిత మండలాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి అనిత అధికారులను ఆదేశించారు. మరోవైపు, విపత్తుల కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని, పోలీస్, అగ్నిమాపక, ఎన్డీఆర్ఎఫ్, ఏపీఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని మంత్రి అనిత దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజు విచారణ

ఇన్‌స్పెక్టర్ ఎస్.ఎస్.వి.వి. నాగరాజును జులై 9 నుంచి ఎనిమిది రోజుల పాటు పోలీస్ కస్టడీలో విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) మంగళవారం న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో సీఐ నాగరాజును కృష్ణలంక పోలీస్ స్టేషన్ లో విచారించనున్నారు. గతంలో విజయవాడలోని దిగువ కోర్టు నాగరాజును రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులోనే విచారించాలని, ఆ ప్రక్రియను ఆడియో-వీడియో రికార్డింగ్ చేయాలని షరతులు విధించింది. అయితే, ఈ నిబంధనల వల్ల సాక్ష్యాధారాల సేకరణతో పాటు క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ వంటి ప్రక్రియలకు ఆటంకం కలుగుతుందని సిట్ హైకోర్టును ఆశ్రయించింది. సిట్ తరపు వాదనలతో ఏకీభవించిన జస్టిస్ కుంచం మహేశ్వరరావు, దిగువ కోర్టు విధించిన షరతులను సడలిస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

**కేసు నేపథ్యం**

వివిధ కేసుల విచారణ నిమిత్తం విజయవాడకు చెందిన సాయికృష్ణను పోలీసులు మార్కాపురంలో అదుపులోకి తీసుకున్నప్పటి నుంచి అతను అదృశ్యమయ్యాడు. తన కుమారుడిని విజయవాడలోని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించి, చిత్రహింసలకు గురిచేసి చంపేశారని, ఆ తర్వాత సాక్ష్యాలను నాశనం చేసేందుకు మృతదేహాన్ని విద్యుత్ శ్మశానవాటికలో రహస్యంగా దహనం చేశారని సాయికృష్ణ తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు జూన్ 19న హత్య, అక్రమ నిర్బంధం, సాక్ష్యాల ధ్వంసం వంటి అభియోగాలపై బీఎన్ఎస్ కింద కేసు నమోదైంది. ప్రభుత్వం నియమించిన సిట్ బృందం, జూన్ 23న సీఐ నాగరాజుతో పాటు అతనికి సహకరించిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను అరెస్ట్ చేసింది.

### కేంద్ర అవార్డు గ్రహీత గుమ్మడి గోపాలకృష్ణకు

# సీఎం చంద్రబాబు అభినందనలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ రంగస్థల నటుడు, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ప్రతిష్ఠాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుకు ఇటీవల గోపాలకృష్ణ ఎంపికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గుమ్మడి గోపాలకృష్ణకు చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంగస్థల నటనకు తొలిసారిగా కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం లభించడం చాలా సంతోషకరమని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. "గోపాలకృష్ణ ప్రదర్శించే నాటకాలు అన్నీ అద్భుతంగా ఉంటాయి. తన నటనతో తెలుగు నాటక రంగానికి జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు తీసుకువచ్చారు" అని చంద్రబాబు కొనియాడారు. గోపాలకృష్ణను శాలువాతో సత్కరించి, ఆయన భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఘనత సాధించడం ద్వారా తెలుగు కళారంగానికి గర్వకారణంగా నిలిచారని సీఎం ప్రశంసించారు.

# ఎడిటర్ వాయిస్

## విద్య & యువత

## నేటి యువతే.. రేపటి భారతానికి నాయకత్వం

విద్య అనేది కేవలం ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే కాదు. ఒక వ్యక్తిని బాధ్యతాయుతమైన పౌరుడిగా తీర్చిదిద్దే శక్తి విద్యలో ఉంది. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని గొప్ప విద్యావేత్తలు చెప్పిన మాటలు నేటికీ సార్థకంగానే ఉన్నాయి. అందుకే విద్యను జీవిత నిర్మాణానికి పునాదిగా, యువతను దేశ అభివృద్ధికి శక్తిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది.

నేటి యువతకు అపారమైన ప్రతిభ, సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచ స్థాయి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. అదే సమయంలో సోషల్ మీడియా వ్యసనం, మాదకద్రవ్యాల వినియోగం, నిరుద్యోగం, మానసిక ఒత్తిడి, నైపుణ్యాల లోపం వంటి అనేక సవాళ్లు కూడా ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో యువత సరైన దిశలో పయనించేందుకు కుటుంబం, విద్యాసంస్థలు, ప్రభుత్వం, సమాజం కలిసి కృషి చేయాలి.

విద్యార్థుల్లో మార్కుల కంటే విలువలు, ఉద్యోగాల కంటే నైపుణ్యాలు, పోటీ కంటే వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం పెరగాలి. పుస్తక జ్ఞానంతో పాటు జీవిత నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, రాజ్యాంగ విలువలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించాలి.

ప్రభుత్వాలు నాణ్యమైన విద్య, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ లెర్నింగ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, ఉపాధి ఆధారిత శిక్షణ కార్యక్రమాలపై మరింత పెట్టుబడి పెట్టాలి. గ్రామీణ విద్యార్థులకు కూడా పట్టణాల స్థాయి అవకాశాలు అందుబాటులోకి రావాలి.

యువత దేశానికి కేవలం భవిష్యత్తు మాత్రమే కాదు... వర్తమానం కూడా. వారి ఆలోచనలు, ఆవిష్కరణలు, సేవాభావం దేశాన్ని ముందుకు నడిపించే శక్తిగా మారాలి. ప్రతి యువకుడు తన కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి, దేశానికి ఉపయోగపడే లక్ష్యంతో ముందుకు సాగాలి.



విద్య మనిషికి జ్ఞానాన్ని ఇస్తుంది... యువత ఆ జ్ఞానాన్ని కార్యరూపంలోకి తీసుకువస్తుంది. ఈ రెండూ కలిసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది.

"చదువు వ్యక్తిని తీర్చిదిద్దుతుంది... యువత దేశాన్ని తీర్చిదిద్దుతుంది."

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## బిడ్డకు నిప్పంటించి.. తానూ అంటించుకొని..

### ఓ తల్లి అఘాయిత్యం.. ఇద్దరూ మృతి





**వెంకటగిరి, విశ్వం వాయిస్ న్యూస్ :** కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి బిడ్డకు నిప్పంటించి, తానూ అగ్నికి ఆహుతైన ఘోరమిది. తిరుపతి జిల్లా వెంకటగిరి పోలీసుల కథనం ప్రకారం.. వెంకటగిరి పట్టణంలోని ఆత్మామాలిక్ ధ్యానమందిరంలో నాగేశ్వరశర్మ పూజారిగా పనిచేస్తారు. ఆయనకు భార్య లీలాబాల శ్రావణి (35), కుమారుడు చంద్రమౌళి (9), ఏడేళ్ల కుమార్తె ఉన్నారు. ఇంట్లో చిన్న మనస్పర్థల కారణంగా సోమవారం రాత్రి శ్రావణి కుమారుడిని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని సమీపంలోని కాశీతోటలో ఉన్న శివాలయం వద్దకు వెళ్లారు. నిర్మానుష్యమైన ఆ ప్రాంతంలో కుమారుడిపై పెట్రోలు చల్లి, తర్వాత తనపైనా పోసుకొని నిప్పంటించుకున్నారు. మంటలకు తాళలేక బాలుడు కేకలు వేస్తూ తుప్పల్లో పరుగులు తీశాడు. సమీపంలోని ఆటో డ్రైవర్లు గమనించి బాలుడిని కాపాడేందుకు యత్నించారు. ఆ బాలుడు తన తండ్రి ఫోన్ నంబరు చెప్పడంతో.. ఆటోడ్రైవర్లు నాగేశ్వరశర్మకు సమాచారమిచ్చారు. ఆయన అక్కడికి చేరుకునే సరికి భార్య శ్రావణి మంటల్లో కాలిపోయి, విగతజీవిగా మిగిలిపోయారు. తీవ్ర గాయాలైన కుమారుడిని తండ్రి తిరుపతికి తీసుకెళ్తుండగా, మార్గమధ్యలో మృతి చెందాడు. శ్రావణి ఇంట్లోంచి బయటకు వచ్చిన సమయంలో కుమార్తె ఆడుకోవడానికి వెళ్లడంతో ప్రాణాలతో బయటపడిందని స్థానికులు చెబుతున్నారు. సీఐ రోశయ్య, ఎస్సై స్వరూప కేసు దర్యాప్తు చేపట్టారు.

## అతనో యాక్టర్.. అక్రమార్జనకు ఓ ట్రాక్టర్

### రైతు ముసుగులో గంజాయి తరలింపు



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఓ సినిమాలో నటుడు ద్విచక్రవాహనంపై మూట కట్టుకొని వెళ్తుండగా పోలీసులు ఆపి తనిఖీ చేస్తారు. ఎటు వెళు న్నావని, మూటలో ఏముందని అడుగుతారు. బీదర్‌కు ఇసుక తీసుకెళ్తున్నానని చెప్పడంతో ఆలోచనలో పడతారు. అంతదూరం ఇసుక తీసుకెళ్లడం ఏంటని తికమకకు గురవుతారు. చివరికి ఆ వ్యక్తి చెప్పేదాకా.. అతను తరలించింది ఇసుక కాదని, ద్విచక్ర వాహనాలని తెలుసుకోలేకపోతారు. సరిగ్గా ఆ సినిమా సీన్‌ను తలపించేలా.. రాష్ట్రంలోనూ ఓ వ్యక్తి రైతు ముసుగులో ట్రాక్టర్ సాయంతో గంజాయిని యథేచ్ఛగా తరలించాడు. చివరికి పోలీసులకు అందిన సమాచారంతో పట్టుబట్టాడు. సాధారణంగా ఒక ప్రాంతంలో పనులు లేనప్పుడు ట్రాక్టర్లను వాటి యజమానులు ఇతర జిల్లాల్లో పనులు ఉన్న చోటుకు తీసుకెళ్తారు. ప్రత్యామ్నాయ ఉపాధి పొందుతుంటారు. దీనినే గంజాయి తరలించేందుకు ఎంచుకున్నాడీ అక్రమార్కుడు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ట్రాక్టర్‌తో వెళ్తాడు. చెక్‌పోస్టుల దగ్గర పోలీసులు ఆపినప్పుడు రైతునని చెబుతాడు. తమ ఊర్లో పనులు లేకపోవడంతో మరో చోటుకు వెళ్తున్నానంటూ నమ్మిస్తాడు. కానీ, ఎక్కడా ఒక్క ఎకరాలోనూ పనిచేయడు. ట్రాక్టర్ వెనకాల తగిలించిన వరి గడ్డి కట్టలు కట్టే యంత్రంలో డోమ్ కింద గంజాయి ప్యాకెట్లు అమర్చుకుని తరలిస్తుంటాడు. ఎట్టకేలకు కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం బూరుగుపూడి శివారులో 16వ నంబరు జాతీయ రహదారిపై సోమవారం నిర్వహించిన తనిఖీల్లో పోలీసులకు చిక్కాడు. సుమారు రూ.26 లక్షల విలువ చేసే 52.7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనిని సమీప మండలమైన శంఖవరం నుంచి ఇతర రాష్ట్రానికి తరలిస్తున్నట్లు గుర్తించారు. ట్రాక్టర్‌తోపాటు నిందితుడైన కూచిపూడి ఫ్రాన్సిస్‌ను అదుపులోకి తీసుకున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలంలోని కట్టుబడిపాలేనికి చెందిన అతడిపై ఇప్పటికే మూడు కేసులు ఉన్నట్లు డీఎస్పీ తిలక్ తెలిపారు.


## కళ్లకు గంతలు కట్టి.. పెన్ను క్యాప్ మింగించి

### విద్యార్థినిపై తోటి విద్యార్థినుల దాష్టీకం

**కాగజ్‌నగర్ గ్రామీణం, విశ్వం వాయిస్ న్యూస్ :** కుమురంభీం జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని దరిగాం రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిబాపులే (ఎంజేపీ) బాలికల గురుకుల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థిని ఉషాన్ శృతిపై.. తోటి విద్యార్థినులు దాష్టీకానికి పాల్పడ్డ ఘటన వెలుగు చూసింది. విద్యార్థిని తండ్రి రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గత శనివారం రాత్రి సహచర విద్యార్థినులు తన కుమార్తె కళ్లకు గంతలు కట్టి కాళ్లు, చేతులు బిగిసిపట్టి నోట్లో పెన్ను క్యాప్‌ను వేసి నీళ్లు పోశారు. దీంతో క్యాప్‌ను మింగేసిన విద్యార్థిని ఆ విషయాన్ని విద్యాలయం సిబ్బందికి తెలిపింది. వారు తండ్రికి సమాచారం ఇవ్వగా.. ఆయన ఆదివారం ఉదయం వచ్చి తన కుమార్తెను మంచిర్యాలలోని ఓ ఆసుపత్రికి తరలించారు. స్కానింగ్ చేయగా కడుపులో క్యాప్ ఉన్నట్లు గుర్తించిన వైద్యులు.. చికిత్స చేసి దాన్ని బయటకు తీశారు. ఈ ఘటనపై అమ్మాయి తండ్రి సోమవారం కాగజ్‌నగర్ గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

## విద్యుదాఘాతంతో లైన్ ఇన్‌స్పెక్టర్ మృతి

### లైన్‌మేన్‌కు తీవ్ర గాయాలు



**అబ్దుల్లాపూర్‌మెట్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మీటర్ రీడింగ్ తీసుకునేందుకు వచ్చిన లైన్ ఇన్‌స్పెక్టర్ విద్యుదాఘా తానికి గురై అక్కడికక్కడే మృతి చెందగా.. లైన్‌మేన్ తీవ్రంగా గాయ పడిన ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న భరత్(51), లైన్‌మేన్ రాందాస్ సోమవారం సాయంత్రం మీటర్ రీడింగ్ కోసం పిగ్లిపూర్ పంచాయతీ పరిధి సర్వేనంబరు 12లోని ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతమవ్వడంతో భరత్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. రాందాస్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు లైన్‌మేన్‌ను చికిత్స నిమిత్తం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భరత్ మృతి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు తమకు న్యాయం చేయాలని, అప్పటివరకు మృతదేహాన్ని తరలించొద్దని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి సంస్థ అండగా ఉంటుందని టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి.పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 11కేవీ లైన్‌కు సంబంధించి ఏబీ స్విచ్‌ను ఓపెన్ చేస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు.. భీంరెడ్డి అరెస్టు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో డీఎస్పీ భీంరెడ్డిని అవినీతి నిరోధకశాఖ అధికారులు సోమవారం అరెస్టు చేశారు. అనంతరం ఆయనను ఏసీబీ కార్యాలయానికి తరలించి విచారణ చేస్తున్నారు. పోలీసు కంప్యూటర్ సర్వీసెస్‌లో డీఎస్పీగా పనిచేస్తున్న సంకిరెడ్డి భీంరెడ్డి ఇంటితోపాటు 15 చోట్ల ఏకకాలంలో గురువారం అనిశా నిర్వహించిన సోదాల్లో కళ్లు చెదిరే ఆస్తులు కనుగొన్న సంగతి తెలిసిందే. వీటి విలువ రూ.200 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా వేశారు. కేసు నమోదు కావడంతో వాస్తవానికి గురువారమే అరెస్టు చేయాల్సి ఉంది. కానీ సోదాలకు వచ్చిన అధికారులను చూసి భీంరెడ్డి అస్వస్థతకు గురి కావడంతో ఆసుపత్రికి తరలించారు. అప్పుడు నోటీసులు ఇచ్చి వెళ్లిపోయారు. మరోవైపు రోజులు గడుస్తున్నా అతడిని అరెస్టు చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై పలువురు ఫిర్యాదు కూడా చేయడంతో ఎట్టకేలకు సోమవారం సాయంత్రం భీంరెడ్డిని అరెస్టు చేశారు.

## ల్యాండ్ కన్వర్షన్‌కు రూ.70 వేలు డిమాండ్

### అనిశాకు చిక్కిన చేర్యాల తహసీల్దారు



**చేర్యాల, విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యవసాయ భూమిని వాణిజ్య స్థలంగా మార్పు(ల్యాండ్ కన్వర్షన్) చేసేందుకు భూ పట్టాదారు నుంచి ఓ తహసీల్దారు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ(అనిశా) అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటన సోమవారం సిద్దిపేట జిల్లా చేర్యాలలో జరిగింది. అనిశా మెదక్ రేంజ్ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల మండలం నాగపురి శివారులోని వివిధ సర్వే నంబర్లలో ఉన్న 30 గుంటలను ల్యాండ్ కన్వర్షన్ కోసం చేర్యాల తహసీల్దారు కర్ర దిలీప్‌నాయక్‌కు పట్టాదారు దరఖాస్తు చేశారు. అనుమతి మంజూరు చేసేందుకు ఆయన రూ.1.10లక్షలు డిమాండ్ చేశారు. కొంత తగ్గించమని కోరగా రూ.70వేలకు అంగీకరించారు. ఈ విషయమై అర్జీదారు అనిశా అధికారులను ఆశ్రయించారు. ప్రణాళిక ప్రకారం సోమవారం ఆ డబ్బులను ఫిర్యాదుదారు.. దిలీప్‌నాయక్‌కు ఇస్తుండగా అధికారులు పట్టుకున్నారు. అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబరు 1064, వాట్సప్ నంబరు 94404 46106లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.





# పొదుపు సొమ్ముకు గోల్ మాల్ గండం!

## కాపవరం పొదుపు సంఘాల్లో 'రుణ' మాయం!




రూ. 10.29 లక్షల నిధుల దుర్వినియోగం

మహిళల ఆసరా సొమ్ము పక్కదారీ పట్టిందా? నిర్వాహకురాలి పాత్రపై ఆరోపణలు

బ్యాంకు పర్యవేక్షణపై అనుమానాలు.. సమగ్ర విచారణ కోరుతున్న బాధిత మహిళలు

రూపాయి రూపాయి కూడబెట్టిన డబ్బు మాయం.. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి!

### ప్రాథమిక విచారణలో వెల్లడి

**సామర్లకోట, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరుపేద గ్రామీణ మహిళల ఆర్థిక బలోపేతం కోసం ఏర్పాటైన పొదుపు సంఘాల సొమ్ము పక్కదారి పట్టిందన్న ఆరోపణలు సామర్లకోట మండలం కాపవరం గ్రామంలో కలకలం రేపుతున్నాయి. మహిళలు రూపాయి రూపాయి కూడబెట్టిన పొదుపు సొమ్ము, బ్యాంకు అనుసంధాన రుణాలు, స్త్రీనిధి, ఉన్నతి రుణాల లావాదేవీల్లో భారీ అవకతవకలు జరిగినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కాపవరం గ్రామానికి చెందిన ఒక సంఘ నిర్వాహకురాలి పరిధిలో ఉన్న స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో 2023 నుంచి 2026 వరకు జరిగిన లావాదేవీలను పరిశీలించగా, ఇప్పటివరకు తనిఖీ చేసిన సంఘాల్లోనే రూ. 10,29,700 వ్యత్యాసం ఉన్నట్లు ప్రాథమికంగా వెల్లడైనట్లు సమాచారం. ఇంకా కొన్ని సంఘాల లెక్కలు పూర్తిగా తేలాల్సి ఉండటంతో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని బాధిత మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**17 సంఘాల లెక్కల్లోనే లక్షల వ్యత్యాసం**

ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత అధికారులు బ్యాంకు ఖాతాలు, పొదుపు పుస్తకాలు, రుణ వాయిదాలు, జమ-- విత్‌డ్రా వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు తనిఖీ చేసిన సంఘాల వివరాల్లో పలు చోట్ల మహిళల అనుమతి లేకుండా నగదు వినియోగం జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బాధితుల ఆవేదన**

"మేము కష్టపడి కూడబెట్టిన సొమ్ము ఎక్కడికి పోయింది? మాకు తెలియకుండా మా పేర్లపై బకాయిలు ఎలా వచ్చాయి? ఈ రుణాలు మేం ఎలా చెల్లించాలి?" అంటూ పొదుపు సంఘాల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు ఒక్క రూపాయి నష్టం జరగకుండా ప్రభుత్వం భరోసా ఇవ్వాలని వారు కోరుతున్నారు.

**బ్యాంకు పర్యవేక్షణపై ప్రశ్నలు**

ఈ వ్యవహారంలో కేవలం ఒకరి పాత్రేనా? లేక ఖాతాల పర్యవేక్షణలో బ్యాంకు లేదా సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యం ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మహిళల ఖాతాల నుండి పెద్ద మొత్తంలో లావాదేవీలు జరిగితే అవి ఎలా గుర్తించలేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ప్రభుత్వానికి బాధితుల డిమాండ్లు**

కాపవరం గ్రామ పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసి బాధిత మహిళల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పేద మహిళల నమ్మకాన్ని దెబ్బతీసే ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోకపోతే, పొదుపు సంఘాలపై గ్రామీణ మహిళల విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పేద మహిళల నమ్మకాన్ని దెబ్బతీసే ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోకపోతే, పొదుపు సంఘాలపై గ్రామీణ మహిళల విశ్వాసం దెబ్బతినే ప్రమాదం!

ప్రభుత్వం స్పందించాలి! బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి!

# ఏంటి సార్.... ఇది?

## భారీ ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న టిప్పర్ లారీలు!



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధాన రహదారులపై ఇసుక, రాళ్లు, మట్టి వంటి లోడ్లను సరైన రీతిలో కప్పకుండా టిప్పర్ లారీలు నిర్లక్ష్యంగా తిరుగుతున్నాయి. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి వాహనాలు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. వాహనం పైభాగంలో ఉన్న రాళ్లు లేదా ఇతర వస్తువులు ఒక్కసారిగా కింద పడితే వెనుక వచ్చే ద్విచక్ర వాహనదారులు, కార్లలో ప్రయాణించే వారికి ప్రాణాపాయం తప్పదు. ఈ లారీలకు సమయపాలన కూడా లేదు. ఎప్పుడైనా ప్రధాన రహదారిపైకి వచ్చేస్తున్నాయి... ఎప్పుడైనా వెళ్లిపోతున్నాయి. దీంతో ప్రజలు నిరంతరం భయాందోళనలకు గురవుతున్నారు.

**ప్రజల డిమాండ్:**

లోడును తప్పనిసరిగా టార్పాలిన్‌తో కప్పి మాత్రమే వాహనాలను నడపాలి.

నిబంధనలు ఉల్లంఘించే టిప్పర్ లారీలపై రవాణా, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలి.

ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి.

"ఒక్క రాయి జారినా... ఒక కుటుంబం రోడ్డున పడే పరిస్థితి రాకూడదు."

# నగరాభివృద్ధికి వేగం... సీవీ మార్కెట్ తరలింపునకు అడుగులు

## మూడు కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఫోకస్ - కలెక్టర్ కీర్తి చేకూరితో సమావేశమై సమీక్ష





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరాభివృద్ధికి కీలకమైన రెండు ప్రధాన అంశాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గారితో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు, సెంట్రల్ వెజిటబుల్ (సీవీ) మార్కెట్ ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలోని మంగళవరపుపేటలో గత 45 సంవత్సరాలుగా కేంద్ర కూరగాయల మార్కెట్ కొనసాగుతోందని తెలిపారు. నగర నడిబొడ్డున మార్కెట్ ఉండటం వల్ల ప్రతిరోజూ తీవ్ర ట్రాఫిక్ రద్దీ, వాహనాల రాకపోకలకు అంతరాయం, ప్రజలకు ఇబ్బందులు, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా మార్కెట్‌ను విశాలమైన ప్రాంతానికి తరలించాలని మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించిందని, వ్యాపార సంఘాలతో సుదీర్ఘ చర్చలు, పలు దఫాల సంప్రదింపుల అనంతరం బొమ్మూరులోని దేవాదాయ శాఖకు చెందిన సుమారు 4 ఎకరాల భూమిని మార్కెట్ ఏర్పాటుకు లీజుకు పొందినట్లు తెలిపారు. ఈ మేరకు గత ఏడాది జులైలో దేవాదాయ శాఖ కమిషనర్ 11 సంవత్సరాల కాలానికి లీజు ఉత్తర్వులు జారీ చేశారని, కూరగాయల మార్కెట్ అసోసియేషన్ రూ. 56.40 లక్షలు లీజు డిపాజిట్ చెల్లించడంతో పాటు ప్రతి సంవత్సరం లీజు మొత్తాన్ని కూడా చెల్లించనున్నట్లు వివరించారు. కొత్త మార్కెట్‌లో వ్యాపారులు, రైతులు, వినియోగదారులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా అంతర్గత రహదారులు, తాగునీటి సరఫరా, పారిశుధ్య సదుపాయాలు, మురుగునీటి పారుదల, విద్యుదీకరణ వంటి ప్రాథమిక మౌలిక వసతులు అత్యవసరమని ఎమ్మెల్యే వాసు కలెక్టర్‌కు తెలిపారు. స్థలాన్ని పూడ్చి చదును చేసేందుకు ఇప్పటికే రూ. 1.95 కోట్ల అంచనాలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బొమ్మూరులో ఏర్పాటు చేయనున్న కేంద్ర కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనుల కోసం రూ. 1 కోటి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగర ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం లభించడంతో పాటు రైతులు, వ్యాపారులు, ప్రజలందరికీ దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అదేవిధంగా నగరంలో విద్యుత్ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో మూడు కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుపై కూడా ఎమ్మెల్యే వాసు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అవసరమైన భూముల గుర్తింపు, పెండింగ్‌లో ఉన్న సర్వేలు, ప్రభుత్వ భూముల కేటాయింపు, సాంకేతిక అంశాలను అధికారులతో కలిసి వివరించారు. కాగా సబ్‌స్టేషన్‌లకు అవసరమైన స్థలాలపై స్పష్టత వచ్చిన వెంటనే టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని, టెండర్లను వేగంగా పూర్తి చేసి పనులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. టెండర్ ప్రక్రియకు అవసరమైన కాలపరిమితిపై కూడా అధికారులతో చర్చించి, అన్ని పరిపాలనా అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.


మా 'విశ్వం వాయిస్' వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి!

నిజాయితీ గల వార్తలు.. నిరంతర అప్‌డేట్స్!

- ⚡ బ్రేకింగ్ న్యూస్ అప్‌డేట్స్
- రోజువారీ తెలుగు దినపత్రిక PDF
- 🌎 అంతర్జాతీయ, జాతీయ వార్తలు
- 📊 విశ్లేషణాత్మక కథనాలు

VISWAM VOICE BREAKING NEWS

WhatsApp channel

మీ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి గ్రూపులో చేరండి

JOIN NOW

లింక్ ద్వారా కూడా జాయిన్ అవ్వండి:

https://whatsapp.com/channel/0029Va7zLL1E50Uhr9gpAR1E

మాతో పాటు మరిన్ని వార్తలు మరియు తాజా అప్‌డేట్స్ తెలుసుకోండి.



# మందకృష్ణ మాదిగ 61 పుట్టిన రోజు వేడుకలు





**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మంగళవారం ఉదయం డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం కె.పెదపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు మంద రాజేష్ నేదునూరి పెద్దిరాజు ఆధ్వర్యంలో కె.పెదపూడి గ్రామ సెంటర్‌లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి నిత్య కృషివళుడు దళిత జాతి పిత మహుడు పద్మశ్రీ గౌరవ మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారి 61వ పుట్టినరోజు వేడుక మరియు ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందుగా కె.పెదపూడి గ్రామ దేవత రాజరాజేశ్వరి రావులమ్మ తల్లి ఆలయంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగాఆయన పేరున శ్రీ రాజరాజేశ్వరి రావులమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించినారు ఈ పుట్టినరోజు.వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ పెద్దలు .అనంతరం మందకృష్ణ మాదిగ గారి పుట్టినరోజు పురస్కరించుకుని. అమలాపురం మండలం బండారులంక గ్రామంలో గల జ్యోతి లింగ అన్నదాన భోజనశాల యందు వృద్ధులకు పేదలకు మంద కృష్ణ గారి పేరున అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ. రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్. శిరినీడి వెంకటేశ్వరరావు .అంబాజీపేట పిఎ సి ఎస్ మాజీ అధ్యక్షులు గణపతి వీరరాఘవులు. అంబాజీపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడాల ఫణి. ప్రధాన కార్యదర్శి రమణశీ రాము . అంబాజీపేట మండల జనసేన అధ్యక్షులు దొమ్మేటి సాయి కృష్ణ. ఇరుసుమండ సొసైటీ అధ్యక్షులు సుంకర గణపతి. పూలేటికూరు సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సురేష్ కుమార్. పుల్లెట్టికురు జూఖిఎం సబ్యులు పేచ్చిట్టి హరిబాబు.అంబాజీపేట జనసేన నాయకులు ఉందుర్తి నాగబాబు. కూటమి నాయకులు గొల్ల కోటి నరేష్ . పే చ్చిటి హరిబాబు వాసర్ల చిన్న నవ్వుంద్రు వెంకటరమణ. కముజు చిరంజీవి.రాయపు రెడ్డి సత్యనారాయణ. ఉ0దుర్తి పరంజ్యోతి చిక్కం పల్లం రాజు . యర్ర తేజ శరణ్. చిక్కం ఏసు.సురవరపు సురేష్ తిరుమనాదం నాయుడు . వాసర్ల సురేష్ . పలివేల సత్యనారాయణ . దొమ్మేటికి సత్తిపండు. బల్లా బసవరాజు. బలిజేపల్లి గోపాలకృష్ణ. తిరుమనాదం రాజా. దాసరి శీను. దొమ్మటి చిట్టిబాబు చోళ్లంగి గణేష్ నుటుకుర్తి సజీవ్ కూనవరాపు రాము పెదపూడి సురేష్ గుద్దటి శీను. కుటమి నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మందకృష్ణ పుట్టిన రోజు వేడుక ఘనంగా నిర్వహించినారు.

### క్రైమ్ సిఐను మర్యాద పూర్వకంగా కలిసిన

# గోల్డ్ మార్కెట్ ప్రతినిధులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రైమ్ సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎన్.కొండయ్యను అమలాపురం బంగారం, వెండి వర్తక సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి, సెక్రటరీ యర్రంశెట్టి నారాయణమూర్తి, గౌరవ అధ్యక్షుడు రేకపల్లి సూరిబాబు, చాంబర్ అధ్యక్షుడు బోనం సత్యవరప్రసాద్, చింతలపూడి సత్తిబాబు, మానే ప్రకాష్, బ్రహ్మాజీ, వాసిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వరరావు, క్రైమ్ ఎస్ఐ బాలకృష్ణతో పాటు పలువురు గోల్డ్ మార్కెట్ సభ్యులు పాల్గొన్నారు.

### ఆరు సంవత్సరాల కాపురం తర్వాత

# మోసం చేశాడంటూ పాస్టర్‌పై మహిళ ఫిర్యాదు



**అమలాపురం టౌన్ , విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ముక్కామలకు చెందిన చర్చి పాస్టర్ కుంచే సురేష్‌బాబు అలియాస్ మనోహర్ తనను ప్రేమించి వివాహం చేసుకుని ఆరు సంవత్సరాలు కాపురం చేసిన అనంతరం ఇప్పుడు వదిలించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని బాధితురాలు ఆరోపించారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, ముక్కామలలో చర్చి నిర్వహిస్తున్న సమయంలో తనతో పరిచయం పెంచుకుని, ప్రేమ పేరుతో గౌరీపట్నంలో వివాహం చేసుకున్నాడని పేర్కొన్నారు. అనంతరం తమ వివాహ విషయాన్ని రహస్యంగా ఉంచుతూ, ఎవరికైనా చెబితే తన ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని చెప్పి ఆరు సంవత్సరాలు కాపురం చేశాడని ఆరోపించారు. ఇప్పుడు మాత్రం తనను భార్యగా అంగీకరించడం లేదని, వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె వాపోయారు. అంతేకాకుండా, తన కుటుంబ సభ్యులతో కలిసి తన సంసారాన్ని పాడు చేశారని ఆరోపించారు. అలాగే పాస్టర్‌కు తన వదినతో అక్రమ సంబంధం ఉందని తనకు తెలిసిన తర్వాత తనపై కక్ష పెంచుకుని వేధింపులకు పాల్పడ్డాడని కూడా ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారంపై బాధితురాలు అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

### హెల్మెట్ ఎంపిక కాదు...

# ప్రాణ రక్షణ కవచం

### రూరల్ సీఐ దొరరాజు

### ద్వారపూడిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం - 180 మందికి ఉచిత హెల్మెట్ల పంపిణీ



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** హెల్మెట్ ఒక ఎంపిక కాదని, అది ప్రాణ రక్షణ కవచమని మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండపేట రూరల్ సర్కిల్ పరిధిలోని ద్వారపూడి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఐఎస్ఐ మార్కు కలిగిన హెల్మెట్‌ను తప్పనిసరిగా స్ట్రాప్‌తో ధరించాలని సూచించారు. వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చునే వారు కూడా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు. అతివేగంగా వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడడం వంటి ప్రమాదకర అలవాట్లను మానుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎస్‌వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 180 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సుంకర నాని, ఏఎస్ఐ వైకుంఠరావు, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, ప్రసాద్, అకుల సత్యనారాయణ, పోలీసు కానిస్టేబుల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నివాళులు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జెండా ఆవిష్కరించి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వేడుక జరిపారు. ఎస్సీ వర్గీకరణ అమరుల త్యాగాల ఫలిత మేనని, మాదిగల హక్కుల సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఏర్పడిందని నాయకులు పేర్కొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ జానీ బాషా



**ఉప్పలగుప్తం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళల భద్రత, రక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉప్పలగుప్తం ఎస్ఐ ఎస్‌కె జానీ బాషా పిలుపునిచ్చారు. ఎస్.కొత్తపల్లి జడ్పీహెచ్ స్కూల్లో మంగళవారం విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేధింపులకు గురైతే అధైర్యపడకుండా పోలీసులను ఆశ్రయించాలన్నారు. శక్తి యాప్ వినియోగం, పోక్సో, గృహహింస చట్టాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

### ప్రమాద బాధిత యువకుడిని

# పరామర్శించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

### ఎస్ఏఎఫ్ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం మండలం ముంగండ గ్రామంలోని పెచ్చెట్టివారిపాలెంకు చెందిన పెచ్చెట్టి సాయి ఇటీవల జరిగిన ప్రమాదంలో చేతివేళ్లు కోల్పోయి తీవ్రంగా గాయపడగా, ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం సాయి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం సాయితో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎలాంటి పరిస్థితుల్లోనూ తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ బాధిత కుటుంబం మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. ఎస్ఏఎఫ్ (శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్) తరఫున అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, స్థానిక శెట్టిబలిజ పెద్దలు, ఎస్ఏఎఫ్ ప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సంరక్షణపై

# అవగాహన సదస్సు



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళల సంరక్షణకు తాము నిరంతరం పనిచేస్తూ ఉంటామని కాట్రేనికోన అదనపు ఎస్ఐవి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాల నందు విద్యార్థిని లకు మహిళా సంరక్షణ చట్టాలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, వివాదాలకు దూరంగా ఉంటూ విద్యలో రాణిస్తూ జీవితంలో స్థిరపడాలని తెలియజేశారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు వచ్చే విధంగా చదువులో రానిస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల సెక్రటరీ ఎం నాగరాజు, పోలీస్ సిబ్బంది జే చిన్నారావు, కే ఎస్ రాజు, పి సతీష్ వర్మ, కళాశాల అధ్యాపకులు ఎం సతీష్, కే రవి, ఏ శ్రీనివాస్, డి హెచ్ వి సత్యనారాయణ, జే అశోక్, కే స్వామి, స్వర్ణ లత,ఎన్ రాజు, సి హెచ్ సంతోషి కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### పట్టాదార్ పాస్ పుస్తకాలు

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ





**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, ఇరుసు మండ గ్రామంలో నిర్వహించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్ల అనుసరించిన విధానాలను విమర్శిస్తూ, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రైతులపై భారాన్ని మోపిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేసి, "రైతే రాజు" అనే సంకల్పంతో రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం కల్పించిందని పేర్కొన్నారు. రైతుల కృషి వల్లే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం అందజేస్తున్న పట్టాదార్ పాస్ పుస్తకాలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయని తెలిపారు. రైతుకు సంబంధించిన అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, రైతు ఆమోదంతోనే పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నామని వివరించారు. గతంలో పట్టాదార్ పాస్ పుస్తకాలపై నాయకుల ఫోటోలకు ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించిన ఆయన, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎలాంటి రాజకీయ నాయకుల ఫోటోలు లేకుండా, కేవలం రాజముద్రతోనే పాస్ పుస్తకాలను జారీ చేస్తోందని తెలిపారు. కార్యక్రమం అనంతరం స్థానిక ఎమ్మార్వో గారు అందించిన నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే విద్యార్థుల చేతులకు అందజేశారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధత, పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు ఈ కార్యక్రమం నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ

# వేడుకల్లో దాట్ల పృథ్వీరాజ్

### మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ యువనేత



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం మురమళ్ళ గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో తెలుగుదేశం పార్టీ యువనేత దాట్ల పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసి, మందకృష్ణ మాదిగ సమాజ అభ్యున్నతి కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

### కల్లుగీత కార్మికుల సంక్షేమంపై

# ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**సుస్థిర ఆదాయాభివృద్ధి కై ప్రత్యేక ప్రణాళిక**
**రంప కృషి విజ్ఞాన కేంద్రంలో నీరా సేకరణ దారులతో సమీక్ష సమావేశం**
**సదస్సులో పాల్గొన్న గనులు,భూగర్భ, ఎక్సైజ్ శాఖమంత్రి వర్యులు కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**
**మంత్రి రవీంద్రకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**




**రంపచోడవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నీరా (కల్లు) అనేది ఆరోగ్యకరమైన పానీయమే అని రాష్ట్ర గనులు, భూగర్భ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రంపచోడవరం మండలం పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నీరా ప్రాజెక్ట్ ప్రచారం, ఏర్పాటు కొరకు నీరా(కల్లుగీత) కార్మికుల సంఘంతో పరస్పర సమన్వయ ప్రోత్సాహ సంస్థాగత సదస్సు ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రికి రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆధ్వర్యంలో ఏజెన్సీ ముఖ ద్వారం గడి బాపనమ్మ తల్లి దేవస్థానం వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మర్యాదల చొప్పున సీతపల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. హార్టీకల్చర్ యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన నీరా తయారీ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. యూనివర్శిటీ ఆవరణలో దేశంలోని పలు ప్రాంతాల నుండి తీసుకొచ్చి పెంచుతున్న తాటి చెట్లను పరిశీలించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నీరా (కల్లు గీత) కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. తాటి, కొబ్బరి, జీరుగు చెట్ల ద్వారా సేకరించిన నీరా (కల్లు) ద్వారా అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నీరా లో మధుమేహ రోగ నియంత్రణ, విటమిన్లు,ఖనిజాలు శరీరానికి ఉపయోగపడే అనేక రకాల ఖనిజాలు, విటమిన్లు లభిస్తాయన్నారు. నీరా ను ప్రాసెసింగ్ చేసి నిల్వ కూడా చేయటంతో కాలానుగుణంగా కాకుండా నీరా దొరకని కాలంలో కూడా నీరా లభ్యమయ్యేలా చేయొచ్చన్నారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ నీరా సేవించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగు తుందన్నారు. జుట్టు రాలే సమస్య కూడా తగ్గుతుందన్నారు. నీరా ద్వారా ఆయుర్వేద వైద్యంలో కూడా అనేక రకాలుగా వినియోగిస్తారని తెలిపారు. కేవలం ఆయా చెట్ల ద్వారా నీరా మాత్రమే కాకుండా తాటి బెల్లం, జీరుగు బెల్లం, తదితర ఉత్పత్తులు చేయొచ్చని ఆయా కార్మికులకు మంచి ఆదాయ వనరుగా ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఆయా సేకరణ దారులు కేవలం ఆయా కాలాల్లో మాత్రమే కాకుండా స్థిరమైన ఆదాయ వనరుగా ఉపయోగించుకోవచ్చన్నారు. దీనిని ఒక పరిశ్రమగా చేసుకుంటూ అనేక కుటుంబాలు జీవనోపాధి పొందేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో వీరిని తీర్చిదిద్దాలని ఒక ప్రణాళిక చేపట్టినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేసారు. కృషి విజ్ఞాన కేంద్రంలో తయారు చేస్తున్న తాటి, జీరుగు తదితర రకాల ఉత్పత్తులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ పరిశ్రమను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతా అధునాతన పద్ధతుల్లో దీనిని తయారు మొదలు, నిల్వ, వ్యాపార విస్తరణ తదితర అంశాలను మంత్రి కొల్లురవీంద్ర క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వర రావు, వంతల రాజేశ్వరి, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ సభ్యులు షేక్ సుభానీ, ఎపిఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, పోలవరం జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ కొత్తమాసు దినేష్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్వాతి, ఉద్యాన శాఖ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ధనుంజయరావు, ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీ చామకూరి శ్రీధర్ , ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, వాడపల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కొల్లిబోయిన శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, సీతపల్లి దేవస్థానం చైర్మన్ కారం బాపన్న దొర, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, నియోజక వర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా బాపన్న దొర అనే బాబీ, సీతపల్లి దేవస్థానం సభ్యులు సిద్ధా వెంకన్న దొర, గంగవరం సొసైటీ అధ్యక్షుడు పాము అర్జున్, గంగవరం మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, మారేడుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు గురుకు శేషకుమార్,గోళ్ళ చంటిబాబు, మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, సాధల సత్య, నియోజక వర్గ బీసీ విభాగం ఉపాధ్యక్షులు మాకిరెడ్డి లోవరాజు, పలువురు మండల పార్టీ అధ్యక్షులు, కూటమి పార్టీ నేతలు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పీజీఆర్ఎస్‌లో 45 అర్జీలు

## స్వీకరించిన ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ ఎస్) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రజల నుంచి మొత్తం 45 అర్జీలను స్వీకరించారు. వీటిలో భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఇతర సమస్యలకు సంబంధించినవి ఉన్నాయి. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదులు వాస్తవమని తేలితే ఏడు రోజుల్లోగా పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. అనంతరం చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదించాలని సూచించారు.

## మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

### కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. మంగళవారం ఇంజనీరింగ్, ప్రజారోగ్య శాఖ అధికారులతో కలిసి నగరంలోని పలు అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తుమ్మలోవ ఫస్ట్ రిఫరల్ యూనిట్ (ఎఫ్ఆర్‌యూ)లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన ఆధునికీకరణ పనులను పరిశీలించిన కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాత భవనానికి కూడా పెయింటింగ్ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం 37వ వార్డు లలితానగర్ రెండో వీధిలో రూ.22.50 లక్షలతో నిర్మించిన డ్రెయిన్, 40వ వార్డు మూలగొయ్యిలో రూ.8 లక్షలతో చేపట్టిన డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కాలనీలో మురుగునీటి పారుదల వ్యవస్థ, మెరుగైన రహదారులు, పుష్కలమైన తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాల కల్పనకు నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎంహెచ్ఓ వినూత్న, ఈఈ మదర్షా అలీ, డీఈ విరూపాక్ష, ఏఈ ప్రసాద్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ పల్లెల్లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా దండోరా జెండా ఆవిష్కరణ**
**ఉమ్మడి అల్లూరి జిల్లా అధ్యక్షుడు మోర్త బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్పిఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.సుబ్బారావు**


రాజవొమ్మంగిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు


చింతపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలలో జెండా ఆవిష్కరణ


వీఆర్ పురం మండలంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా వీఆర్ పురం ఎమ్మార్పీఎస్ యువత ఆధ్వర్యంలో ఆసుపత్రిలో లో ఫ్రూట్స్, బ్రెడ్ పంపిణీ

**ఉమ్మడి అల్లూరి సీతారామరాజు జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్ :** మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు, ఎంఆర్పిఎస్ ఆవిర్భావ వేడుకలు అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు ఎం. సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా ఎంఆర్పిఎస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ మాదిగ దండోరా ఉద్యమం ప్రారంభించి 32 సంవత్సరాలు గడిచాయని, అనేక పోరాటాల అనంతరం ఎస్సి వర్గీకరణ సాధించి యావత్తు జాతికి మేలు చేసిన పద్మశ్రీ


అడ్డతీగల మండలం గొండోలు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ప్రతీ ఒక్క మాదిగ బిడ్డ కూడా ఉద్యమ ఫలాలను గుర్తు చేసుకుంటూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఔన్నాత్యాన్ని స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేమగిరి అర్జున్, ప్రచార కమిటీ చైర్మన్ డోకుబుర్ర నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎలుచూరి కెంపురత్నం, గుండెపల్లి జీవరత్నం, బొడపాటి కామరాజు, అయినవిల్లి అనిల్, అయినవిల్లి కొండబాబు, ఖండేలి చిన్నప్పారావు, ఏడిద పెద్ద మాదిగ, ఎలుచూరి యేసు మాదిగ, రామావరపు సుశీల మాదిగ, సరోజినీ మాదిగ, కాకడప్రసాద్ మాదిగ, ఎలుచూరి దానియేలు మాదిగ, మోసే మాదిగ, గ్రామ మహిళలు, పెద్దలు, ఎమ్మార్పీఎస్ మహిళ నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

## నడుస్తుండగా.. ఊడిన స్కూల్ బస్సువెనుక చక్రాలు

### వైఎస్సార్ కడప జిల్లాలో విద్యార్థులకు తప్పిన ప్రమాదం



**పులివెందుల, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులు ప్రయాణిస్తున్న స్కూలు బస్సు వెనుక చక్రాలు రెండూ హఠాత్తుగా ఊడిపోయాయి. దీంతో రోడ్డుపై నడుస్తున్న బస్సు ఉన్నపళంగా ఆగిపోయింది. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో విద్యార్థులకు ఏమీ కాలేదు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలోని వికాస్ పాఠశాల యాజమాన్యం వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సును ఏర్పాటు చేసింది. రోజూలానే పలు గ్రామాల నుంచి విద్యార్థులను ఎక్కించుకుని వస్తున్న ఆ బస్సు సోమవారం ఉదయం పులివెందుల ముద్దనూరు రోడ్డులో వ్యవసాయ మార్కెట్ యార్డు వద్దకు చేరుకుంది. ఆ సమయంలో బస్సు వెనుక వైపు చక్రం ఊడిపోయింది. వెంటనే అదేవైపు ఉన్న మరో చక్రం కూడా ఊడిపోయింది. దీంతో బస్సు ఎటూ కదలకుండా ఒక్కసారిగా ఆగిపోయింది. ఇంత పెద్ద ప్రమాదం జరిగినా.. అదృష్టవశాత్తు బస్సులో ఉన్న 20 మంది విద్యార్థులు క్షేమంగా బయటపడ్డారు. ఆ సమయంలో బస్సు పక్కనే ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన చోదకులకు ఎలాంటి ప్రమాదం వాటిల్లలేదు. ట్రాఫిక్ సీఐ ప్రసాద్‌రావు పాఠశాల కరస్పాండెంట్ను విచారించారు. సదరు బస్సు కండీషన్‌లో ఉన్నట్లు జారీ చేసిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ను యాజమాన్యం చూపించడం గమనార్హం. ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారించి, కేసు నమోదు చేయాలని డీఎస్పీ మురళీనాయక్ ఆదేశించారు.

# కుడెల్లి రత్న కిషోర్‌కు కన్నీటి వీడ్కోలు

**పత్రిక రంగంలో తనదైన ముద్ర వేసిన రత్నకిషోర్**
**కుటుంబ సభ్యులు, సహచరులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సాగిన అంతిమ యాత్ర**
**విశ్వం వాయిస్ ఎడిటర్ సునీల్ కుమార్ భావోద్వేగం**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం కేంద్రంగా పనిచేస్తున్న విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కుడెల్లి రత్న కిషోర్ (45) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం పత్రికా రంగానికి తీరని లోటని విశ్వం వాయిస్ అధినేత, ఎడిటర్ ఖండవిల్లి సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన రత్న కిషోర్ అంతిమయాత్రలో విశ్వం వాయిస్ కుటుంబ సభ్యులు, సహచర జర్నలిస్టులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళు లర్పిస్తూ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎడిటర్ ఖండవిల్లి సునీల్ కుమార్ మాట్లాడుతూ, రత్న కిషోర్ పత్రికా రంగంలో తనదైన శైలిలో వార్తలను అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని అన్నారు. సహచరులతో ఎంతో ఆప్యాయంగా మెలుగుతూ, అందరినీ చిరునవ్వుతో పలకరించే మంచి మనసున్న వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఎలాంటి బాధ్యత అప్పగించినా నిబద్ధతతో నిర్వర్తించే కర్తవ్యనిష్ఠ కలిగిన విలేకరిగా రత్న కిషోర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రత్న కిషోర్ అకాల మరణం విశ్వం వాయిస్ కుటుంబానికే కాకుండా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పత్రికా రంగానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అంతిమయాత్రలో పాల్గొన్న సహచర జర్నలిస్టులు రత్న కిషోర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళు లర్పించారు.

**పేద వృద్ధుల సేవలో**

# వికాస్ కృషి అభినందనీయం

**విశ్రాంత జి.ఎస్.టి డిప్యూటీ కమిషనర్ రామారావు ప్రశంస**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కుటుంబ ఆదరణకు నోచుకోని పేద వృద్ధులకు ఆర్థిక సహాయం కింద పించన్లు అందిస్తున్న వికాస్ సంస్థ కృషి అభినందనీయమని విశ్రాంత జి.ఎస్.టి డిప్యూటీ కమిషనర్ టి.రామారావు ప్రశంసించారు. స్థానిక వి.ఎల్.పురం పార్కులో మంగళవారం జరిగిన వృద్ధులకు పించన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ యార్లగడ్డ ప్రభాకర్ ఎంతో ఉదారంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు అలనాటి మహనీయుడు వివేకానంద స్ఫూర్తిని గుర్తు చేస్తున్నాయని అన్నారు. అలాగే రాజమండ్రిలో నడయాడిన కందుకూరి వీరేశలింగం పంతులు చేసిన సంస్కరణలు పేదల అభ్యున్నతి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదరికం నిర్మూలనలో అందరూ అన్ని స్థాయిల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా 150 మంది వృద్ధులను తలా రూ200/ చొప్పున పించన్లు పంపిణీ చేశారు. వికాస్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ యార్లగడ్డ ప్రభాకర్ మాట్లాడుతూ 2014వ సంవత్సరంలో వృద్ధులు,వితంతువుల కోసం ఏర్పాటు చేసిన తమ సంస్థ విద్యలో ప్రతిభ చూపిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు కూడా అందజేస్తోందని తెలిపారు. ఇప్పటి వరకు చనిపోయిన 88మంది వృద్ధులకు సంస్థ తరపున మట్టి ఖర్చులు ఇచ్చినట్లు చెప్పారు. తొలుత పార్కులోని కందుకూరి వీరేశలింగం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గోదావరి స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుబ్బల వెంకట రమణ, హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షులు డాక్టర్ కె.ఎం.జగదీష్, కొట్టేటి శ్రీనివాస్, సింగవరపు రమేష్ బాబు, దుళ్ళ రవి, చల్లా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్లాటర్ హౌస్ పనులు వేగవంతం చేయాలి

**ఖురేషి సంఘం సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి**
**కమిషనర్ రాహుల్ మీనాతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమీక్ష - మైనారిటీ నాయకులతో కలిసి సమస్యల వివరణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆవ రోడ్డులోని స్లాటర్ హౌస్ అభివృద్ధి పనులు, ఆవ రోడ్డులో ఖురేషి సంఘానికి సంబంధించిన స్థలంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)... నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ ప్రముఖ నాయకులు మహమ్మద్ అబ్దుల్లా, ముస్లిం నాయకులు, ఖురేషి సంఘం ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆవ రోడ్డులో ఖురేషి సంఘానికి చెందిన సుమారు రెండు ఎకరాల స్థలానికి ఆనుకుని ఉన్న కాలువ నుంచి వర్షపు నీరు, మురుగునీరు స్థలంలోకి చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంఘం ప్రతినిధులు వివరించారు. దీంతో ఆ ప్రాంతంలో పారిశుధ్య సమస్యలు తలెత్తడంతో పాటు స్థలం వినియోగానికి కూడా ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఈ అంశంపై స్పందించిన కమిషనర్ రాహుల్ మీనా వెంటనే ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు. నీరు ఏ ప్రాంతం నుంచి వస్తోందో గుర్తించి, అవసరమైతే కొత్త డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఇప్పటికే ఉన్న డ్రైనేజీ కనెక్షన్లలో లోపాలుంటే వాటిని తక్షణమే సరిచేయాలని సూచించారు. ప్రధాన రహదారిపై ఇటువంటి సమస్యలు కొనసాగడం సరికాదని పేర్కొన్నారు. అదే విధంగా, సుమారు ఐదేళ్ల క్రితం నిర్మించిన నూతన స్లాటర్ హౌస్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో ఖురేషి సంఘానికి చెందిన వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా జంతువుల కోతకు అవసరమైన కట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇతర మౌలిక వసతులు పూర్తికాకపోవడంతో వారు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. పనులు ఆలస్యానికి సంబంధించి కాంట్రాక్టర్ బిల్లుల పెండింగ్ అంశాన్ని ప్రస్తావించగా, పెండింగ్ అంశాలపై సమీక్షించి పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. స్లాటర్ హౌస్ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి, ఆగస్టు 1వ తేదీ నుంచి నిర్వహణ ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే షెడ్లు, గ్రౌండ్ ఫ్లోరింగ్, ఓపెన్ ఏరియాలో జంతువులకు అవసరమైన అదనపు సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు కూడా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరగా, వాటినీ ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. అంతేకాకుండా ముస్లిం మైనారిటీలకు సంబంధించిన బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులకు నిధుల మంజూరు అంశాన్ని కూడా ఎమ్మెల్యే వాసు ప్రస్తావించారు. దీనిపై అవసరమైన ప్రతిపాదనలు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఖురేషి సంఘం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్లాటర్ హౌస్‌ను త్వరితగతిన పూర్తి చేసి అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు డ్రైనేజీ, బరియల్ గ్రౌండ్ తదితర సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

**మహేష్ బాబు ఫౌండేషన్**

# సేవలు వినియోగించుకోండి

**ప్రముఖ సంఘ సేవకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు పిలుపు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** చిన్నపిల్లల్లో గుండె వ్యాధుల నిర్ధారణ కోసం ఆంధ్ర హాస్పిటల్స్ విజయవాడ మరియు మహేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ సామాజిక సేవకులు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వాహకులు రాంబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక దానవైపేటలోని కిరణ్ డయాగ్నస్టిక్ లేబరేటరీ లో జరిగిన చిన్నపిల్లల గుండె పరీక్షల నిర్ధారణ శిబిరంలో రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి విజయవాడకు చెందిన ప్రముఖ చిన్న పిల్లల హృద్రోగ నిపుణులు డాక్టర్ డి లింగస్వామిని కృష్ణ మహేష్ బాబు సేవా సమితి అధ్యక్షులు కే ఎన్ వి తన్నుజ్తో కలిపి రాంబాబు సత్కరించారు. ఈ సందర్భంగా మరింత మందికి ఉచిత వైద్య సేవ శిబిరం విషయం తెలియజేసేందుకు కృష్ణ మహేష్ అభిమానులు కృషి చేయాలని రాంబాబు సూచించారు. డాక్టర్ బి లింగస్వామి మాట్లాడుతూ ప్రతి నెల మొదటి మంగళవారం మూడవ మంగళవారం రాజమండ్రిలో ఉచిత గుండె నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు ఆపరేషన్ అవసరమైన వారికి మహేష్ బాబు ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో ఆపరేషన్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ డయాగ్నస్టిక్ లేబరేటరీ అధినేత కె. కిరణ్ కుమార్, ఆంధ్ర ఆసుపత్రి సిబ్బంది సురేష్, మహేష్ బాబు అభిమానులు చరణ్, అయ్యప్ప ,,స్వామి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఆహ్వానం

**ఎమ్ఈవో సుబ్రహ్మణ్యం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యా రంగానికి విశేష సేవలందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, ప్రోత్సహించే లక్ష్యంతో 2026 సంవత్సరానికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు రాజమహేంద్రవరం మండల విద్యాశాఖాధికారి ఎమ్‌విఎమ్ సుబ్రహ్మణ్యం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) కంది వాసుదేవరావు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం 10 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా నిరంతర సర్వీసు పూర్తి చేసి ఉండాలన్నారు. ఆసక్తి గల ఉపాధ్యాయులు నేషనల్ ఫౌండేషన్ ఆఫ్ టీచర్ వెల్ఫేర్ అవార్డు 2026 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అధికారిక వెబ్సైట్ నందు ఉంచబడిన దరఖాస్తు ఫారమ్ పూర్తి చేసి, జూలై 15, 2026 లోపు డివిజన్ ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారుల కార్యాలయం ద్వారా సంబంధిత జిల్లా కార్యాలయానికి అందజేయాలని అన్నారు. విద్యాబోధనలో నూతన పద్ధతులు, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషి, అంకితభావం ఆధారంగా ఈ అవార్డులకు ఎంపిక జరుగుతుందని ఎంఈఓ వివరించారు. అర్హులైన ఉపాధ్యాయులందరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు.

# మొక్కలు నాటుదాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం..!



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని గోకవరం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో పలు రకాల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నేటి కాలంలో ఆహారం నుంచి గాలి వరకు అనేక అంశాల్లో కలుషితం పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా మారిందన్నారు. పచ్చని మొక్కలు విడుదల చేసే స్వచ్ఛమైన ఆక్సిజన్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. “ఒక్కో మొక్క ఒక ప్రాణాన్ని కాపాడినట్లే. మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడంతో పాటు రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలం” అని ఆయన పేర్కొన్నారు. మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ మొక్కల పంపిణీ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలిపి పాల్గొన్నారు. ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని వారు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి సామాజిక కార్యక్రమంలో ముందుండి సేవలు అందిస్తానని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# నా పేరు మార్చింది ఆ హీరోనే..!

## నాకు ఇష్టం లేదు.. అయినా పర్లేదు..!



సినిమాతో పాన్ ఇండియా లెవల్లో క్రేజ్ సంపాదించుకున్న అనుష్క ఆ తర్వాత కొన్నాళ్లు బ్రేక్ తీసుకుంది. ఇప్పుడిప్పుడే తిరిగి సినిమాల్లో యాక్టివ్ అయ్యింది. మొన్నామధ్య యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి సరసన మిస్ శెట్టి మిసెస్ పోలిశెట్టి సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించింది. ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆతర్వాత రీసెంట్ గా ఘాటి అనే సినిమా చేసింది. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ప్రస్తుతం మలయాళంలో సినిమా చేస్తుంది అనుష్క. ఇదిలా ఉంటే తాజాగా అనుష్క ఓల్డ్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియోలో అనుష్క తన పేరు గురించి ఆసక్తికర విషయం చెప్పింది. తన పేరు స్వీటీ శెట్టి అని.. మొదటి సినిమాలో స్వీటీ శెట్టి అనే ఉందని చెప్పింది. అయితే సూపర్ సినిమా కోసం పేరు మార్చుకోవాలని అనుకున్నా.. అప్పుడు మా నాన్న గారు, నా ఫస్ట్ తెలుగు సినిమా హీరో నాగార్జున స్మృతి శెట్టి అనే పేరు పెట్టుకోమన్నారు. కానీ ఆ పేరు నాకు నచ్చలేదు. స్మృతి శెట్టి అని పలికేటప్పుడు ముక్కు దగ్గరిగా వెళ్తుంది.. దాంతో నాకు అస్సలు నచ్చలేదు.. అనుష్క పేరు కూడా నాకు నచ్చలేదు. కానీ ఎంతమందికి తమ పేరును తామే మార్చుకునే అదృష్టం కలుగుతుంది.. చెప్పండి. అందుకే అనుష్క కు ఓకే చెప్పా.. అలా ఫైనల్ గా అనుష్కగా ఫిక్స్ అయ్యాం.. అలా తనకు అనుష్క శెట్టి అని పేరొచ్చిందని చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్ ఎవరు అంటే ఏ మాత్రం తగబడకుండా చెప్పే పేరు అనుష్క శెట్టి.. అనుష్క క్రేజ్ గురించి ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అప్పట్లో ఎక్కడ చూసిన అనుష్క పేరే వినిపించేది. ఏ స్టార్ హీరో సినిమా చూసిన అనుష్కనే హీరోయిన్ గా ఉండేది. అంతలా క్రేజ్ సొంతం చేసుకుంది. బాహుబలి సినిమా తర్వాత ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుత అనుష్క అచి తూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. ఇంతకు ముందులా వరుసగా సినిమాలు చేయకుండా.. నటనకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుని.. అద్భుతమైన నటనతో అలరిస్తుంది ఈ పొడుగుకాళ్ల సుందరి. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు దొరికితే చిన్న హీరోలతో సైతం నటించేందుకు రెడీ అయ్యింది. బాహుబలి

### గద్వాల్ చేనేత చీరలో

# నాగ చైతన్య సతీమణి శోభిత



అక్కినేని నాగచైతన్యతో పెళ్లి తర్వాత పెద్దగా సినిమాలు చేయడం లేదు శోభిత ధూళిపాళ్ల. అప్పుడప్పుడు అది కూడా సెలెక్టెడ్ సినిమాల్లో మాత్రమే ఈ ముద్దుగుమ్మ కనిపిస్తోంది. అయితే సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది శోభిత. తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. హిందీ సినిమాలతో కెరీర్ ప్రారంభించిన శోభితది తెలుగు అమ్మాయే అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన మూలాలున్న శోభిత, విశాఖపట్నంలో పుట్టి పెరిగింది. చదువు పూర్తయ్యాక మోడల్ గా కెరీర్ ప్రారంభించింది. 2013లో 'ఫెమినా మిస్ ఇండియా ఎర్త్' కిరీటాన్ని గెల్చుకుని దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది శోభిత. ఆ తర్వాత బాలీవుడ్ లోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తన అందం, అభినయంతో మంచి నటిగానూ గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో అడివి శేష్ హీరోగా వచ్చిన 'గూఢచారి' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది శోభిత. ఆ తర్వాత కూడా పలు సూపర్ హిట్ సినిమాలు, వెబ్ సిరీసుల్లో నటించి మెప్పించిందీ అందాల తార. ఇదే క్రమంలో టాలీవుడ్ హీరో అక్కినేని నాగచైతన్యతో ప్రేమలో పడింది శోభిత. చాలా ఏళ్ల పాటు ప్రేమలో మునిగి తేలిన ఈ జంట రెండేళ్ల క్రితం ఒక్కటయ్యారు. 2024 డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో నాగ చైతన్య- శోభితల వివాహం అత్యంత వైభవంగా జరిగింది. కాగా పెళ్లి తర్వాత సినిమాలు బాగా తగ్గించేసిన శోభిత సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. తాజాగా శోభిత చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను చాటిచెబుతూ ప్రత్యేక ఫోటోషూట్ లో పాల్గొంది. తెలంగాణకే తలమానికమైన 'గద్వాల్ చీర'ను ధరించి రాయల్ లుక్‌లో మెరిసిపోయింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన శోభిత..'మనం చేనేత వస్త్రాల కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి నేరుగా ఆ నేత కార్మికులకే వెళ్తుంది, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది' అని రాసుకొచ్చింది. ప్రస్తుతం శోభిత ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# క్రికెట్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే అప్‌డేట్.. వచ్చే ఏడాది ఆసియా కప్ 2027 తేదీలు ఖరారు

ఆసియా కప్ 2027 షెడ్యూల్‌కు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. జూన్ 18 నుంచి జూలై 4 వరకు బంగ్లాదేశ్ వేదికగా వన్డే ఫార్మాట్‌లో టోర్నీ జరగనుండగా, వేదికలపై త్వరలో ఏసీసీ తుది నిర్ణయం తీసుకోనుంది. క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్లలో ఒకటైన ఆసియా కప్ 2027 షెడ్యూల్‌కు సంబంధించిన కీలక సమాచారం బయటకు వచ్చింది. ఈసారి ఈ మెగా టోర్నీకి పొరుగు దేశం బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వబోతోంది. ప్రముఖ అంతర్జాతీయ క్రీడా వెబ్‌సైట్ క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. వచ్చే ఏడాది జూన్ 18వ తేదీ నుంచి ఈ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం కానుంది. దాదాపు రెండు వారాల పాటు సాగే ఈ క్రికెట్ పండుగ జూలై 4వ తేదీన జరిగే గ్రాండ్ ఫైనల్‌తో ముగుస్తుంది. టోర్నీకి సంబంధించిన వేదికలపై రాబోయే కొన్ని రోజుల్లోనే ఆసియా క్రికెట్ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోనుందని సమాచారం.

**ఈసారి వన్డే ఫార్మాట్‌లో ఆసియా కప్**

గతంలో జరిగిన ఆసియా కప్ (2025లో సెప్టెంబర్ నెలలో జరిగింది) టీ20 ఫార్మాట్‌లో నిర్వహించబడిన సంగతి తెలిసిందే. అయితే, ఈసారి మాత్రం ఈ టోర్నమెంట్ వన్డే (50 ఓవర్ల) ఫార్మాట్‌లో జరగనుంది. వచ్చే ఏడాది (2027) ఐసీసీ వన్డే క్రికెట్ వరల్డ్ కప్ కూడా జరగనుండటంతో, దానికి ముందు ఆసియా జట్లకు ఇదొక




అద్భుతమైన రిహార్సల్‌గా ఉపయోగపడుతుందని ఏసీసీ భావిస్తోంది. బంగ్లాదేశ్‌లోని ప్రముఖ మైదానాలైన మీర్‌పూర్, చిట్టగాంగ్, సిల్హెట్ అనే మూడు వేదికల్లో ఈ టోర్నీ మ్యాచ్‌లన్నీ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఇప్పటికే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి అవసరమైన సమాచారాన్ని కోరింది.

**తమీమ్ ఇక్బాల్ అధ్యక్షతన తొలి మెగా ఈవెంట్**

బంగ్లాదేశ్ చివరిసారిగా 2016వ సంవత్సరంలో ఆసియా కప్‌కు ఆతిథ్యం ఇచ్చింది. ఆ ఏడాది బంగ్లాదేశ్ జట్టు అద్భుతంగా రాణించి ఫైనల్స్ వరకు దూసుకెళ్లింది. కానీ, హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో 8 వికెట్ల తేడాతో పరాజయం పాలై రన్నరప్‌గా నిలిచింది. ఆ తర్వాత మళ్లీ 11 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత బంగ్లాదేశ్‌కు ఈ మెగా టోర్నీని నిర్వహించే అవకాశం దక్కింది. బంగ్లాదేశ్ మాజీ స్టార్ క్రికెటర్ తమీమ్ ఇక్బాల్ కొద్దిరోజుల క్రితమే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన నాయకత్వంలో బంగ్లాదేశ్ హోస్ట్ చేయబోతున్న మొట్టమొదటి అతిపెద్ద అంతర్జాతీయ టోర్నమెంట్ ఇదే కావడం విశేషం.

**టీమిండియా పర్యటనపై బంగ్లాదేశ్ కొత్త ప్రకటన**

ఆసియా కప్ ముచ్చట్లతో పాటు, భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ పర్యటనపై కూడా ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. బంగ్లాదేశ్ హోం మంత్రి సలాహుద్దీన్ అహ్మద్ కుమారుడు ఇబ్రహీం ఈ పర్యటన గురించి కీలక విషయాలు వెల్లడించారు. బంగ్లాదేశ్‌కు వచ్చే అంతర్జాతీయ జట్లకు, ముఖ్యంగా టీమిండియాకు అత్యున్నత స్థాయి భద్రతను కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అవసరమైతే భద్రతా సిబ్బందిని మరికొంత మందిని పెంచుతామని స్పష్టం చేశారు. అయితే, బీసీసీఐతో బంగ్లాదేశ్ బోర్డు జరపాల్సిన ద్వైపాక్షిక సిరీస్ చర్చలపై మాత్రం ఇప్పటివరకు ఎలాంటి సానుకూల ఫలితాలు రాలేదని, ఇంకా చర్చలు సాగుతూనే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

# శాంసన్ ఔట్.. మళ్లీ అదే తప్పు చేస్తున్నారు : మహ్మద్ కైఫ్



ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో సంజు శాంసన్‌ను తుది జట్టు నుంచి తప్పించి వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇచ్చారు. అభిషేక్ శర్మతో కలిసి వైభవ్ ఓపెనర్‌గా వచ్చాడు. అయితే, శాంసన్‌ను తప్పించి ఎడమచేతివాటం బ్యాటర్లను ఓపెనింగ్‌కు పంపడాన్ని మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ తప్పుబట్టాడు. ఈ విషయంలో భారత్ మరోసారి వ్యూహాత్మక తప్పిదం చేస్తోందన్నాడు. ఈ ఏడాది జరిగిన టీ20 ప్రపంచ కప్ ఆరంభంలో ఇషాన్ కిషన్, అభిషేక్‌ను ఓపెనర్లుగా పంపారు. ఆ ప్రయోగం బెడిసికొట్టడంతో శాంసన్‌ను ఓపెనర్‌గా బరిలోకి దింపగా.. భారీ ఇన్నింగ్స్‌లతో జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. ఈ విషయాలను కైఫ్ తాజాగా ప్రస్తావించాడు. "టీ20 వరల్డ్ కప్‌లో చేసిన తప్పునే భారత్ మళ్లీ చేస్తోంది. ఇషాన్ కిషన్, అభిషేక్ ఓపెనర్లుగా వచ్చారు. ప్రత్యర్థి జట్టు ఆఫ్ స్పిన్నర్‌ను ప్రయోగించగానే వారు పెవిలియన్ చేరారు. భారీ ఓటమిని (సౌతాఫ్రికా చేతిలో) చవిచూసేంత వరకు శాంసన్‌కు ఆడే అవకాశం దక్కలేదు. ఓపెనింగ్ కాంబినేషన్‌లో కుడిచేతివాటం బ్యాటర్, ఎడమచేతి వాటం బ్యాటర్ ఉంటే బాగుంటుంది. ఇది మనం ప్రపంచ కప్‌లో చూశాం. తొలుత ఇషాన్, అభిషేక్ ఆఫ్ స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఇబ్బంది పడ్డారు. కానీ, సంజు రాకతో ఆ సమస్యకు పరిష్కారం దొరికింది. ఇప్పుడు ఇంగ్లాండ్‌లో భారత్ మళ్లీ అదే తప్పు చేస్తోంది. అభిషేక్, వైభవ్ సూర్యవంశీ దీర్ఘకాలం ఓపెనర్లుగా ఉండలేరు. ఓపెనర్‌గా ఒక కుడిచేతి వాటం బ్యాటర్ ఉండాలి. శాంసన్ ఒకట్రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. అతడి ఆట తీరు అలాంటిదే. శాంసన్ కెరీర్ చూస్తే అది మనకు అర్థమవుతుంది. అతడు సవాళ్లను ఎదుర్కొని భారీ శతకం సాధించగలడు. అతడిని ఓపెనర్‌గా పంపి అభిషేక్ లేదా వైభవ్‌ను మూడో స్థానంలో ఆడించాలి. మరో మార్గం లేదు" అని మహ్మద్ కైఫ్ వివరించాడు.

### పాలమూరుపై

# కరీంనగర్ ఘన విజయం



టీజీ20 లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో పాలమూరు స్ట్రైకర్స్‌పై కరీంనగర్ డైమండ్స్ 73 పరుగుల తేడాతో విజయం సాధించింది. 217 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాలమూరు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 143 పరుగులకే పరిమితమైంది. టాప్‌ఆర్డర్ విఫలమైంది. సంహిత్‌రెడ్డి ఒంటరిపోరాటం చేసినా ఫలితం దక్కలేదు. కరీంనగర్ బౌలర్లలో శుభమ్ శర్మ, దినేశ్ మూడేసి వికెట్లు పడగొట్టారు. నారాయణ తేజ, ఆశిష్ తలో వికెట్ పడగొట్టారు.






VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com